మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 31 వెల - రూ 5:00

తెలంగాణ జాతీయ దినపత్రిక

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnaga
Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad

శుక్రవారం 05 ఏప్రిల్ 2024



# మద్యం కేసులో కవితే సూత్రధారి

## అవినీతి కేసుల్లో ఆడవారికి బెయిల్ ఇవ్వరాదు

### అప్రూవర్‌కు బెదరింపులు..ఆధారాలు ధ్వంసం

### కవితపై కోర్టులో ఇడి వాదనలు

### సోమవారానికి తీర్పును వాయిదా వేసిన కోర్టు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4 (ప్రజా మంటలు):
దిల్లీ మద్యం కేసులో అరెస్ట్ అయి ప్రస్తుతం తిహార్ జైల్లో ఉన్న ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై రౌజ్ అవెన్యూ కోర్టులో వాదనలు ముగిశాయి. ఈడీ దాఖలు చేసిన కౌంటరుపై కవిత తరఫు న్యాయవాదులు

# ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మరో కీలక మలుపు

## ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలోనూ ట్యాపింగ్

- లోతైన దర్యాప్తుతో వెలుగులోకి సంచలన విషయాలు
- రాధాకిషన్ రావు కనుసన్నల్లో మొత్తం వ్యవహారం
- ఫలితాల తరవాత హార్డ్ డిస్కుల ధ్వంసం
- వెస్ట్ జోన్ డీసీపీ విజయ్‌కుమార్ వెల్లడి

అనుకూలంగా ఫలితాలు రావడంతో హార్డ్ డిస్క్‌లను ధ్వంసం చేయించాడన్నారు. ఎస్ఐబీలోని హార్డ్ డిస్క్‌లను ధ్వంసం చేసిన ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావుకి రాధాకృష్ణ



హైదరాబాద్,ఏప్రిల్ 4 (ప్రజా మంటలు):
పెను సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మరో కీలక మలుపు తిరిగింది. ఈ వ్యవహారం రాజకీయాలకు కేంద్ర బిందువుగా మారింది. కేసు లోతుల్లోకి వెళ్లేకొద్దీ.. సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా ఫోన్ ట్యాపింగ్ కేసులో ఫాంహౌస్ ఎపిసోడ్ తెరపైకి వచ్చింది. ఈ కేసుకు సంబంధించి వెస్ట్ జోన్ డీసీపీ విజయ్‌కుమార్ సంచలన విషయాలను వెలుగులోకి తీసుకొచ్చారు. గురువారం నాడు ఆయన మీడియాకు పలు విషయాలను వెల్లడించారు. మాజీ డీసీపీ రాధ కిషన్ రావు పోలీస్ కస్టడీపై కోర్టు అనుమతితో ఆయనను తిరిగి కస్టడీలోకి తీసుకున్నామని చెప్పారు. 10 తేదీ వరకు టాస్క్ ఫోర్స్ రాధా కిషన్ రావును విచారిస్తుందని వెస్ట్ జోన్ డీసీపీ తెలిపారు. ఈ కేసులో ఆయన నుంచి చాలా విషయాలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని డీసీపీ తెలిపారు. ఎస్ఐబీలో హార్డ్ డిస్క్‌ల ధ్వంసం కేసులో కుట్రధారుడిగా రాధాకిషన్ రావు ఉన్నారని చెప్పారు. ఈ కేసులో కొంతమంది ప్రముఖుల ప్రొఫైళ్లను అనధికారకంగా తయారుచేసి అక్రమాలకు పాల్పడ్డారని చెప్పారు.ఒక రాజకీయ పార్టీకి అనుకూలంగా వ్యవహరించి పలువురి ప్రొఫైల్లని రాధాకిషన్ రావు తయారు చేశాడని వెస్ట్‌జోన్ డీసీపీ వెల్లడించారు. ఆయన బెదిరింపులకు పాల్పడి ఒక పార్టీకి డబ్బులు చేరే విధంగా చేశాడన్నారు. కాంగ్రెస్‌కి సహకరించాడని చెప్పారు. పలువురి ప్రొ÷ల్స్‌కు సంబంధించిన వ్యవహారాలను బయటకు రాకుండా ఉండటానికి ఆధారాలను ధ్వంసం చేశారని వెస్ట్ జోన్ డీసీపీ తెలిపారు. కాగా.. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులోమాజీ డీసీపీ రాధ కిషన్ రావు పాత్ర ఉన్నట్లు విచారణలో తేలింది. ఫాంహౌస్ ఎపిసోడ్ పూర్తిగా ఫోన్ ట్యాపింగ్ వల్లే జరిగినట్లు హైదరాబాద్ పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఫాంహౌస్‌లో ఆపరేషన్ కంటే ముందు రాధ కిషన్ రావు 74 డివైసులను ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఆయన నేతృత్వంలోనే ఎమ్మెల్యేల కొనుగోలు ఎపిసోడ్ నడిచినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారం రాధ కిషన్ రావు పరిధిలో లేకపోయినా గత కేసీఆర్ ప్రభుత్వం ఆయన కనుసన్నుల్లోనే నడిపించినట్లు తెలుస్తోంది. నంద కుమార్ ఫోన్ ట్యాపింగ్ చేసి ఫాంహౌస్ ఎపిసోడ్‌కు రాధ కిషన్ రావు స్కెచ్ వేసినట్లు సమాచారం. ఈ కేసులో భాగంగానే సీసీటీవీ కెమెరాలను ఐటీ ఇన్‌స్పెక్టర్ జూపల్లి రమేష్ రావు మానిటరింగ్ చేసినట్లు తెలుస్తోంది. రాధ కిషన్ రావుని కస్టడీకి అనుమతిస్తే మొదట ఫాంహౌస్ కేసుపై హైదరాబాద్ పోలీసులు విచారించే అవకాశాలు ఉన్నాయి. సీసీటీవీ కెమెరాలు, స్పై కెమెరాలు, వాయిస్ రికార్డర్లు, మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ డివైస్‌ను రాధ కిషన్ రావు ఏర్పాటు చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

మిగతా 2లో..

# రాజ్యసభ సభ్యురాలిగా సోనియా ప్రమాణం

## అభినందించిన ఖర్గే , తదితరనేతలు



న్యూఢిల్లీ, ఏప్రిల్ 4 (ప్రజా మంటలు):
రాజ్యసభ సభ్యురాలిగా సోనియా గాందీ ప్రమాణం చేశారు. ఉపరాష్ట్రపతి జగదీప్ దన్‌కడ ప్రమాణం చేయించారు. ఇన్నాళ్లు ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్న కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఈ సారి లోక్‌సభ ఎన్నికల పోటీ నుంచి తప్పుకున్నారు. వయసు రీత్యా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆ తరవాత ఆమెని కాంగ్రెస్ పార్టీ రాజస్థాన్ నుంచి రాజ్యసభకు ఎంపిక చేసింది. 77 ఏళ్ల వయసులో లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడం కష్టమని భావించిన ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారు. యూపీలోని రాయ్‌బరేలీ నుంచి లోక్‌సభ ఎంపీగా ఐదుసార్లు ప్రాతినిధ్యం వహించారు. కాంగ్రెస్‌కి ఈ నియోజకవర్గం కంచుకోటలాంటిది. అయితే...ఈ సారి ఇక్కడ ఎవరిని బరిలోకి దింపాలన్న తర్జనభర్జన కొనసాగుతోంది. కాంగ్రెస్‌కి సొంతమైన ఈ నియోజకవర్గంలో ఎలాగైనా గెలిచి తీరాలన్న పట్టుదలతో ఉంది బీజేపీ. లోక్‌సభ ఎన్నికల్లో యూపీలో కాంగ్రెస్‌కి వచ్చిన ఒకే ఒక సీటు రాయ్‌బరేలి మాత్రమే. ఇప్పుడు అది కూడా దక్కకుండా పోతుందేమోనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

సోనియా ప్రమాణ స్వీకారంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. ఆమె కొత్త ప్రయాణం సాఫీగా సాగిపోవాలని కోరుకుంటున్నట్టు వెల్లడించారు. పార్టీ పార్లమెంటరీ వ్యవహారాల గురించి ఆమె విలువైన సలహాలు ఇస్తారని విశ్వసిస్తున్నట్టు తెలిపారు. లోక్‌సభ సభ్యురాలిగా దాదాపు 25 ఏళ్ల పాటు సేవలందించినట్టు గుర్తు చేశారు.

# కేజ్రీవాల్‌కు ఢిల్లీ కోర్టులో ఊరట

## సిఎం పదవి తొలగించాలన్న పిటిషన్ తిరస్కరణ



న్యూఢిల్లీ, ఏప్రిల్ 4 (ప్రజా మంటలు):
ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటూ తిహార్ జైలులో ఉన్న సీఎం అరవింద్ కేజీవ్రాల్‌కు కోర్టులో ఊరట లభించింది. జైలులో ఉన్న ఆయనను సీఎం పదవి నుంచి తొలగించాలని దాఖలైన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు గురువారం రోజున తిరస్కరించింది. సీఎం పదవిలో కొనసాగాలా వద్ద అనే

మిగతా 2లో..

# కొమురంభీం జిల్లాలో ఏనుగు బీభత్సం

## రైతులపై ఏనుగు దాడి.. ఇద్దరు మృతి



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, ఏప్రిల్ 4 (ప్రజా మంటలు):
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఏనుగు దాడికి మరో రైతు బలైపోయాడు. పెంచికలపేట మండలం కొండపల్లి గ్రామానికి చెందిన కారు పోచయ్య అనే రైతు వ్యవసాయ పనుల కోసం పంట పొలంలోని కరెంటు మోటార్ వేయడానికి గురువారం) ఉదయం వెళ్లే క్రమంలో ఏనుగు ఒక్క సారిగా దాడి చేయడంతో..పోచయ్య

మిగతా 2లో..

# జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

## సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్,ఏప్రిల్ 4 (ప్రజా మంటలు):
స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని, ఆయన దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. శుక్రవారం బాబూ జగ్జీవన్‌రామ్ 117వ జయంతి సందర్భంగా ఆయన సేవలను సీఎం స్మరించుకొన్నారు.అత్యంత పేదరికంలో జన్మించిన బాబూ జగ్జీవన్‌రామ్ అకుంఠిత దీక్షతో అత్యున్నత స్థానానికి ఎది గారని తెలిపారు. జాతీయోద్యమంలో పాల్గొన్న జగ్జీవన్‌రామ్ రాజ్యాంగపరిషత్తు సభ్యుడిగానూ సేవలందించారని గుర్తు చేశారు. స్వాతంత్ర్యానంతరం అనేక మంత్రి పదవులకు వన్నె తెచ్చారని పేర్కొ న్నారు. అంటరానితనం, కుల వివక్ష నిర్మూలనకు జగ్జీవన్‌రామ్ పోరాడారని, దళితుల అభ్యున్నతికి ఎంతగానో పాటుపడ్డారని కొనియాడారు.

# సందేశ్‌ఖాళీ ఘటనపై హైకోర్టు ఆగ్రహం

## ప్రభుత్వానికి ఇది సిగ్గుచేటన్న ధర్మాసనం

## టీఎంసీ నేత షేక్ షాజహాన్ అకృత్యాలపై మండిపాటు

### నిందితుడిని పట్టుకునేందుకు 55 రోజులు కాలయపాన

### మమతా బెనర్జీ ప్రభుత్వ తీరుపై ఆక్షేపణ

2లో..



# ప్రజా నాడి






# నేత కార్మికులపై కాంగ్రెస్ కక్ష

- వారి ఉపాధిపై దెబ్బకొట్టిన సర్కార్
- కాంగ్రెస్ రాకతో చీకట్లు అలముకున్నాయి
- వెంటనే ఆదుకునే ఏర్పాట్లు చేయాలి
- సిఎం రేవంత్ రెడ్డికి కెటిఆర్ బహిరంగ లేఖ

హైదరాబాద్,ఏప్రిల్ 4 (ప్రజా మంటలు):
నేతన్నలపై కాంగ్రెస్ సర్కారు కక్ష కట్టిందని, ఎందుకింత కక్ష అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు.నేతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ఆదుకోరా?... కార్మికులు రోడ్డున పడ్డా కనికరించరా?.. అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. పదేళ్ల తరువాత సమైక్యరాష్ట్రం నాటి సంక్షోభం తెలంగాణలో ఏర్పడిందని అన్నారు. నేతన్నల బతుకులు ఆగం అయ్యేలా కాంగ్రెస్ విధానాలు ఉన్నాయని, నేతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం అర్డర్లు ఆపేసిందని మండిపడ్డారు. గతంలో మాదిరిగా నేతన్నలకు చేతినిండా అర్డర్లు వేంటనే ఇవ్వాలని, బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వడంతోపాటు ఎన్నికల కోడ్ వల్ల ఆపిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. చేనేత మిత్రా వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టిందని.. ప్రస్తుతం అందుతున్న అన్నీ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. అవసరం అయితే మరింత సాయం చేయాలని సూచించారు. కేవలం గత ప్రభుత్వంపై దుగ్ధతతో నేతన్నల పొట్ట కొట్టడం సరైంది కాదన్నారు. రైతన్న మాదిరే, నేతన్నలు ఆత్మహత్యలు చేసుకోవడం అత్యంత బాధకరమని, వస్త్ర పరిశ్రమను ఆదుకోకపోతే కాంగ్రెస్ సర్కార్ భారీ మూల్యం చెల్లించక తప్పదని కేటీఆర్ అన్నారు. ఈ పదేండ్లలో నేతన్నలకు చేతి నిండా పని కల్పిస్తే.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సమైక్య రాష్ట్రంలో నాటి సంక్షోభం నెలకొందని ఆయన పేర్కొన్నారు. నేతన్నలకు ఆర్డర్లు ఆపడం సరికాదన్నారు. బీఆర్ఎస్ హయాంలో మాదిరే నేతన్నలకు చేతి నిండా పని కల్పించాలని కోరారు. బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వడంతోపాటు ఎన్నికల కోడ్ వల్ల ఆపిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి అని డిమాండ్ చేశారు.

మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి

## ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం
# మరో కీలక మలుపు

మునుగోడు ఉపఎన్నికల హడావుడిలో ఉన్న సమయంలో హైదరాబాద్ లో నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో సంప్రదింపులకు సంబంధించి వ్యక్తులను అరెస్టు చేసిన కేసులో సంచలన విషయం వెలుగు చూసింది. ఈ కేసుకు మూలం ఫోన్ ట్యాపింగేనని కస్టడీలో ఉన్న మాజీ డీసీపీ రాధాకిషన్ రావు చెప్పినట్లుగా తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు రావు గువ్వల బాలరాజు, రోహిత్ రెడ్డి, రేగా కాంతారావు, బీరం హర్షవర్ధన్ రెడ్డిల ఫోన్లు ట్యాప్ చేశారు. వారు బీజేపీ తో సంప్రదింపులు జరుపుతున్నట్లుగా తెలియగానే.. ప్రణీత్ రావు ప్రభుత్వ పెద్దలకు తెలియచేసినట్లుగా తెలుస్తోంది. ఆ తర్వాత రాధాకిషన్ రావుతో కలిసి స్పెషల్ ఆపరేషన్ కు ప్లాన్ చేశారని భావిస్తున్నారు. నందకుమార్ తో పాటు స్వామిజీని .. అప్పటి తాండూరు ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్ కు పిలిపించారు. అంతకు ముందే ఎమ్మెల్యేలతో బీఆర్ఎస్ హైకమాండ్ ఈ అంశంపై మాట్లాడింది. బేరాల గురించి మొత్తం తెలిసిపోయిందని.. రెడ్ హ్యాండెడ్ గా పట్టుకునేందుకు సహకరించాలని సూచించినట్లుగా తెలుస్తోంది. సిట్టింగ్ ఎమ్మెల్యేలకే టిక్కెట్లు ఆఫర్ చేయడంతో వారు అంగీకరించిటన్లుగాతెలుస్తోంది. రోహిత్ రెడ్డికి తెలిసే ఆయన ఫామ్ హౌస్‌లో ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేశారు. ట్రాప్ కెమెరాలను రాధాకిషన్ రావు అండ్ కో ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. చివరికి అనుకున్నట్లుగా ట్రాప్ చేశారు. పట్టుకున్నారు. ఈ కేసు సంచలనం అయింది. ఈ కేసులో ఎమ్మెల్యేలతో బేరాలాడి పట్టుబడిన ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. కేరళకు చెందిన తుషార్ తో పాటు బీజేపీ ముఖ్య నేత బీఎల్ సంతోష్ పేరు కూడా తెరపైకి వచ్చింది. దీంతో వీరిద్దరిని అరెస్టు చేసేందుకు తెలంగాణ పోలీసులు



ప్రయత్నించారు. ఈ కేసు విచారణకు సీఎం కేసీఆర్ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ సిట్ బృందం నోటీసులు ఇవ్వడానికి ప్రత్యేక విమానాల్లో వెళ్లింది. విచారణ సందర్భంగా అధికారులు విమానాల్లో ప్రయాణించడం కామనే అయినా కేవలం నోటీసులు ఇచ్చేందుకు ప్రత్యేక విమానం వినియోగించడం తీవ్ర దుమారం రేపుతోంది. ఇక ఆ ప్రత్యేక విమానం బీఆర్ఎస్ నేతకు చెందినదిగా గుర్తించినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో ప్రత్యేక విమానంలో అధికారులు ఢిల్లీ, కేరళకు వెళ్లారు. బీఎల్ సంతోష్, తుషార్‌కు నోటీసులు ఇవ్వడానికి స్పెషల్ ఫ్లైట్ ను వీరు వినియోగించారు. ఈ కేసు బయటపడిన తర్వాత చాలా రోజుల పాటు ఆ నలుగురు ఎమ్మెల్యేలు కేసీఆర్ వెంటనే ఉన్నారు. ఫామ్ హౌస్ లోనే నెల రోజుల పాటు ఉన్నారు. తర్వాత ఈ కేసును సీబీఐకి అప్పగిస్తూ.. కోర్టు నిర్ణయం తీసుకుంది. సీఎంగా ఉన్న కేసీఆర్ దర్యాప్తులో కీలక విషయాలు వెల్లడించారని. అవి ఎలా లీక్ అయ్యాయో తేలాల్సి ఉందన్నారు. అయితే సీబీఐకి ఈ కేసును అప్పగించడంపై తెలంగాణ సర్కార్ సుప్రీంకోర్టుకు వెళ్లింది. స్టే ఆదేశాలు లేకపోయినప్పటికీ.. సీబీఐ విచారణ ప్రారంభించలేదు. ఆ పిటిషన్ పై సుప్రీంకోర్టులో విచారణ జరగాల్సి ఉంది. తర్వాత జరిగిన ఎన్నికల్లో ఈ ఎమ్మెల్యేల్లో ఒక్కరు కూడా విజయం సాధించలేదు.

# సందేశ్‌ఖాళీ ఘటనపై హైకోర్టు ఆగ్రహం

కోల్‌కతా,ఏప్రిల్4 (ప్రజా మంటలు):పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంపై కోల్‌కతా హైకోర్టు గురువారం నాడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సందేశ్‌ఖాళి ఘటనకు సంబంధించి అఫిడవిట్లపై చీఫ్ జస్టిస్ టీఎస్ శివజ్ఞానం నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. సందేశ్‌ఖాళిలో టీఎంసీ నేత షేక్ షాజహాన్, అతని అనుచరులు దోపిడీ, భూ కబ్జా, లైంగిక వేధింపుల గురించి బయటకు వచ్చిన సంగతి తెలిసిందే. షాజహాన్ నుంచి టీఎంసీ ప్రభుత్వం కాపాడటం సరికాదని అభిప్రాయ పడింది. 'సందేశ్ ఖాళిలో జరిగిన దారుణాలపై దాఖలైన ఒక్క అఫిడవిట్ నిజమైనా సరే సిగ్గుచేటు. పశ్చిమ బెంగాల్‌లో అసలు మహిళలకు రక్షణ ఉందా..? మహిళల వేధింపులకు సంబంధించి ఒక్క అఫిడవిట్ రుజువు అయినా సరే రాష్ట్రానికి ఉన్న పేరు పోతుంది. ఇందుకు సందేశ్ ఖాళి జిల్లా యంత్రాంగం, అధికార పార్టీ నైతిక బాధ్యత వహించాల్సి ఉంటుంది అని' చీఫ్ జస్టిస్ టీఎస్ శివజ్ఞానం ఆగ్రహం వ్యక్తం చేశారు. సందేశ్ ఖాళిలో జరిగిన దారుణాలు వెలుగులోకి వచ్చిన తర్వాత ప్రధాన నిందితుడు షేక్ షాజహాన్‌ను అరెస్ట్ చేయడంలో పోలీసులు నిర్లక్ష్యంగా ఉన్నారు. అన్ని వర్గాల నుంచి ఒత్తిడి రావడంతో 55 రోజుల తర్వాత అరెస్ట్ చేశారు. ఆ అంశంపై సీజే శివజ్ఞానం మండిపడ్డారు. 'నిందితుడుని పట్టుకునేందుకు ఇంత సమయం ఎందుకు పట్టింది. షాజహాన్‌ను పట్టుకునేందుకు 55 రోజులు ఎక్కడ పరుగెత్తారు. దాగుడు మూతలు ఎక్కడ ఆడారు. మీరు కళ్లు మూసుకుంటే ప్రపంచం నల్లగా మారదు అని' సీజే తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ లోని సందేశ్‌ఖాళీ గ్రామం ఇటీవల వార్తల్లో నిలిచిన విషయం తెలిసిందే. అధికార తృణమూల్ కాంగ్రెస్ కు చెందిన షాజహాన్ షేక్, అతడి అనుచరులు.. మహిళలపై అకృత్యాలకు పాల్పడటమే గాక, వారి భూములను బలవంతంగా లాక్కొన్నట్లు వచ్చిన ఆరోపణలు దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపాయి. ఈ ఘటనలపై దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన సందర్భంగా మమతా బెనర్జీ ప్రభుత్వంపై కలకత్తా హైకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. పౌరుల భద్రతకు ముప్పు ఏర్పడితే.. అందుకు ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత అని స్పష్టంచేసింది. ఈ వివాదంపై దర్యాప్తు జరిపించాలని దాఖలైన అఫిడవిట్‌లపై స్పందిస్తూ.. 'అఫిడవిట్ లో పేర్కొన్న ఒక్క విషయం నిజమైనా, అందులో ఒక శాతం వాస్తవమున్నా అది సిగ్గుచేటు. అధికార పార్టీ, స్థానిక యంత్రాంగం అందుకు పూర్తి నైతిక బాధ్యత వహించాలి' అని ఘాటు వ్యాఖ్యలు చేసింది.

## మద్యం కేసులో కవితే అసలు సూత్రధారి

**అవినీతి కేసుల్లో ఆడవారికి బెయిల్ ఇవ్వరాదు**
**అప్రూవర్‌కు బెదిరింపులు..ఆధారాలు ధ్వంసం**
**కవితపై కోర్టులో ఇడి వాదనలు**
**సోమవారానికి తీర్పును వాయిదా వేసిన కోర్టు**



రిజాయిండర్ దాఖలు చేశారు. కుమారుడి పరీక్షల దృష్ట్యా మధ్యంతర బెయిల్ ఇవ్వాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. కవిత తరపున మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై సీనియర్ న్యాయవాది అభిషేక్ మనూ సింఘ్వీ కోర్టులో వాదనలు వినిపించారు. బెయిల్ ఇస్తే ఆధారాలు, సాక్షులను ప్రభావితం చేస్తారని ఈడీ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. కవితకు వ్యతిరేకంగా చాలా ఆధారాలు ఉన్నాయి. ఢిల్లీ మద్యం కుంభకోణానికి కవితే ప్రణాళిక రచించారు. ఆమె తన ఫోన్ డేటాను డిలీట్ చేశారు. దర్యాప్తులో అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేదు. పది ఫోన్లు ఇచ్చినా అన్నీ ఫార్మాట్ చేసే ఇచ్చారు. నోటీసులు ఇచ్చిన తర్వాత 4 ఫోన్లను కవిత ఫార్మాట్ చేశారు. నిందితులు వందల డిజిటల్ డివైజ్‌లను ధ్వంసం చేశారు. అప్రూవర్‌గా మారిన వ్యక్తిని కవిత బెదిరించారు. తనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పవద్దని బెదిరించారు. ఆమె చిన్న కుమారుడు ఒంటరి కాదు. సోదరుడు, కుటుంబ సభ్యులు తోడుగా ఉన్నారు. కుమారుడి పరీక్షల కోసం మధ్యంతర బెయిల్ అడిగారు. కొన్ని పరీక్షలు ఇప్పటికే పూర్తయ్యాయి అని ఈడీ తెలిపింది. వాదనల అనంతరం రౌజ్ అవెన్యూ కోర్టు తీర్పును రిజర్వు చేసింది. సోమవారం తీర్పు వెలువరించనున్నట్టు న్యాయమూర్తి తెలిపారు. ఏప్రిల్ 20న రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై వాదనలు వింటామని కోర్టు తెలిపింది. ఈ కేసులో ప్రధాన సూత్రధారి ఎమ్మెల్సీ కవిత అని ఆరోపించారు. కుమారుడికి పరీక్షల నేపథ్యంలో మధ్యంతర బెయిల్ ఇవ్వాలని ఒక పిటిషన్, మధ్యంతర బెయిల్‌పై ఒక పిటిషన్‌పై విదానలు వినిపిస్తున్నారు అభిషేక్ మను సింఘ్వి. బెయిల్ పిటిషన్‌పై వాదనల సందర్భంగా ఈడీ తన వాదనలు బలంగా వినిపించింది. అవినీతి కార్యకలాపాల్లో ఉన్న మహిళకు బెయిల్ ఇవ్వకూడదని ఈడీ బలంగా వాదించింది. ఒకవేళ బెయిల్ ఇస్తే ఆధారాలు, సాక్ష్యాలను ప్రభావితం చేస్తారని కోర్టుకు తెలియజేసింది. కవితకు వ్యతిరేకంగా అనేక ఆధారాలు ఉన్నాయని ఈడీ స్పష్టం చేసింది. లిక్కర్ స్కామ్‌ను ప్లాన్ చేసిందే కవిత అని ఆరోపించారు. తాము అడిగిన ప్రశ్నలకు కూడా సమాధానం ఇవ్వలేదన్నారు. అప్రూవర్‌గా మారిన వ్యక్తిని తనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పవద్దంటూ కవిత బెదిరించారని ఆరోపించారు. అంతేకాదు.. కవితకు వ్యతిరేకంగా సేకరించిన ఆధారాలను ఈడీ తరపు న్యాయవాది జడ్జికి సమర్పించారు.

# నేత కార్మికులపై కాంగ్రెస్ కక్ష

చేనేత మిత్రా వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టిందని కేటీఆర్ తెలిపారు. ప్రస్తుతం అందుతున్న అన్నీ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేయాలి. అవసరమైతే మరింత సాయం చేసి ఆదుకోవాలన్నారు. కేవలం గత ప్రభుత్వంపై దుగ్ధతో నేతన్నల పొట్ట కొట్టడం సరైంది కాదు. రైతన్న మాదిరే, నేతన్నలు ఆత్మహత్యలు చేసుకోవడం అత్యంత బాధకరం. వస్త్ర పరిశ్రమను ఆదుకోకపోతే కాంగ్రెస్ భారీ మూల్యం చెల్లించక తప్పదని కేటీఆర్ హెచ్చరించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేటీఆర్ లేఖ రాశారు. బీఆర్ఎస్ పాలనలో పదేళ్లు పండుగలా కళకళలాడిన చేనేతరంగం.. మీ కాంగ్రెస్ రాగానే మళ్లీ సంక్షోభంలో కూరుకుపోయింది. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ హయాంలో వస్త్ర పరిశ్రమ ఎలాంటి దుర్భర పరిస్థితుల్లో మునిగిపోయిందో.. మళ్లీ కాంగ్రెస్ వచ్చి నాగులునెలలు గడవకముందే అదే విపత్కర పరిస్థితిని ఎదుర్కొంటోంది. మీ కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న కక్షపూరిత వైఖరి వల్ల గత నాలుగు నెలలుగా నేతన్నలు చేనేత పనులకు దూరం అవడంతోపాటు, పవర్ లూమ్స్ పూర్తిగా బంద్ అయ్యాయి. చేనేత కార్మికులు, పవర్ లూమ్ ఆసాములతోపాటు కార్మికులు రోడ్డున పడటంతో.. పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. మీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి, ముందు చూపు లేకపోవడం వల్ల వేలాది మంది నేతన్నలు, పవర్ లూమ్ కార్మికులు, వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఉపాధి కోల్పోయి ఆర్థిక ఇబ్బందులతో వారి జీవితాలు దుర్భరంగా మారుతున్నా మీ ప్రభుత్వానికి కనీస కనికరం లేదు. తమకు పని కల్పించాలని డిమాండ్ చేస్తూ కార్మిక లోకం.. ప్రతినిత్యం దీక్షలు, ధర్నాలు, నిరసనలతో.. ఏదో ఒక రూపంలో తమ ఆందోళన కొనసాగిస్తున్నప్పటికీ మీ ప్రభుత్వంలో ఏమాత్రం చలనం లేకపోవడం అత్యంత దారుణమైన విషయం. ఆదుకోవాల్సిన అధికార పార్టీ నేతలే కార్మికులను అవమానించేలా మాట్లాడటం.. వారి మనోస్థయిర్యాన్ని మరింత దెబ్బతీస్తోంది. ఇటీవల కాంగ్రెస్ నేత కేకే మహేందర్ రెడ్డి వ్యాఖ్యలు చేయడం ప్రతి కార్మికుని గుండెను గాయపరిచింది. ఈ క్రమంలోనే ఆర్థిక ఇబ్బందులతో సిరిసిల్ల జిల్లా కేంద్రంలో తడుక శ్రీనివాస్ అనే నేత కార్మికుడు ఉరి వేసుకుని తనువు చాలించాడు. ఇది ఆత్మహత్య కాదు.. ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యగానే నేతన్నలు భావిస్తున్నారు. నేతన్నలపైనా కాంగ్రెస్ కున్న చిన్న చూపు ఈ వ్యాఖ్యల ద్వారా స్పష్టంగా అర్థమవుతోంది.కొత్తగా ప్రభుత్వంలోకి వచ్చిన మీకు ఒక్క సారి గతం గురించి వివరించే ప్రయత్నం చేస్తున్నాను. సరిగ్గా ఇవే పరిస్థితులు సమైక్యరాష్ట్రంలో నెలకొని ఉండేవి. తెలంగాణ సాధించాక పాలనా పగ్గాలు చేపట్టిన కేసిఆర్ గారు తెలంగాణలో నేతన్నలను, వస్త్ర పరిశ్రమకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి, సంక్షోభం నుంచి గ్గటెక్కించడానికి ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. చిక్కిశల్యమైన ఈ పరిశ్రమను ఆదుకోవడానికి స్వయంగా వస్త్ర పరిశ్రమ పెద్దలను పిలిపించి ఒక రోజంతా అధికారులతో కలిసి అప్పటి సీఎం కేసిఆర్ గారు సమీక్ష నిర్వహించారు. నేతన్నల వేతనాలను, కూలీలను రెట్టింపు అయ్యేలా, ప్రతి కార్మికుడు నెలకు 15 నుంచి 20 వేలు సంపాదించుకుని గౌరవప్రదంగా జీవించేందుకు పటిష్టమైన కార్యాచరణను రూపొందించారు. అనేక వినూత్నమైన సంక్షేమ కార్యక్రమాలు తీసుకువచ్చారు. చేనేత మిత్రా, నేతన్నకు చేయూత వంటి కార్యక్రమాలు ప్రారంభించాము. వీటి కోసం భారీ ఎత్తున గత 60 ఏండ్లలో ఎప్పుడు లేనంత బ్జడెట్ కేటాయించాము. గతంలో ఇతర రాష్ట్రాలనుంచి సరఫరా అయ్యే, రాజీవ్ విద్యా మిషన్, సర్వశిక్ష అభియాన్ కార్యక్రమాల ఆర్డర్లను రాష్ట్రంలోని నేతన్నలకు ఇచ్చి, చేతి నిండా పని కల్పించింది నాటి ప్రభుత్వం. దీంతో అప్పటిదాకా ఉపాధి లేక అల్లాడిన కార్మికులకు పని లభించింది.

సంప్రదాయంగా వస్తున్న వృత్తిని కొనసాగిస్తూనే పోటీ ప్రపంచాన్ని తట్టుకునేలా వారిని తీర్చిదిద్దేందుకు కూడా ప్రభుత్వం తోడ్పాటునందించింది. మగ్గాల అధునీకీకరణ, రుణాల మాఫీ, మార్కెట్ తో అనుసంధానం వంటి అల్ రౌండ్ అప్రోచ్ తో ముందుకు సాగింది. వీటన్నింటి వలన కార్మికులకు ఉరట లభించడంతో, వీరికి మరింత పని కల్పించడంతోపాటు, కడుపునిండా అన్నం పెట్టేలా బీఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలుచేసిన బతుకమ్మ చీరల పథకం ప్రారంభించింది. బతుకమ్మ చీరల ఆర్డర్లు కూడా అందించడంతో.. కార్మికులకు చేతి నిండా పని దొరికింది. దీంతోపాటు.. రంజాన్, క్రిస్మస్ కానుకల్లో ఇచ్చే వస్త్రాల ఆర్డర్లు కూడా వారికి ఇవ్వడంతో కార్మికులకు మరింత ఉపాధి పెరిగింది. ఇలా ఏడాదికి దాదాపు ఎనిమిది నెలల వరకూ వరుస ఆర్డర్లు అందడంతో.. సాంచాల పరిశ్రమలో సంతోషం వెల్లివిరిసింది. పవర్ లూమ్ లను ఆధునీకరించుకునేందుకు సబ్సిడీపై రుణాలు కూడా ఇవ్వడంతో వస్త్ర పరిశ్రమపై ఆధారపడిన జీవితాల్లో కొత్త వెలుగులు నింపినట్టయింది. నేత రంగానికి పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా సాగిన ఆ మహాయజ్ఞం ఎన్నో గొప్ప ఫలితాలను ఇచ్చింది. తెలంగాణలో వస్త్రపరిశ్రమ విస్తరించి ఉన్న వివిధ ప్రాంతాలతోపాటు.. కాంగ్రెస్ తోపాటు గత ప్రభుత్వాల పాలనలో ఒకప్పుడు ఉరిశాలగా ఉన్న సిరిసిల్ల కొత్త కాంతులతో వెలుగులీనింది. వీటికి తోడు నేతన్నకుభీమా అమలుచేయడంతో కార్మికుల కుటుంబాలకు ధీమా లభించింది. వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపడటంతో కార్మికలోకంలో కొనుగోలు శక్తి కూడా పెరిగింది.. ఓవైపు కార్మికుల సంక్షేమం, మరోవైపు సమగ్ర అభివృద్ధితో వారి జీవితాల్లో గుణాత్మక మార్పు వచ్చింది. పవర్ లూమ్ కార్మికులు అధికంగా ఉండే? కరీంనగర్, సిరిసిల్లతోపాటు..
వరంగల్, ఇతర ప్రాంతాల్లోని కార్మికులకు కూడా బీఆర్ఎస్ హయాంలో కోట్ల విలువైన ఆర్డర్లు ఇవ్వడంతో.. వస్త్ర పరిశ్రమకున్న అన్ని సమస్యలు తొలగిపోయాయి. మళ్లీ కాంగ్రెస్ రాగానే చిమ్మ చీకట్లు అలుముకుంటున్నాయి.. పరిశ్రమను దెబ్బతీయడం తో పాటు.. కార్మికుల జీవితాలతో చెలగాటమాడే విధంగా వ్యవహరిస్తున్న మీ కాంగ్రెస్ సర్కారు వెంటనే తన తీరు మార్చుకోవాలి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేసిన కార్యక్రమాలను భేషజాలకు వెళ్లకుండా కొనసాగించాలి. మాప్రభుత్వం ఉన్నప్పుడు నెల నెలకు కార్మికుల ఖాతాల్లో నేరుగా సూమారు 3000 రూపాయాల వరకు పడేవి. ఈ ప్రభుత్వం వచ్చాకా చేనేత మిత్రా కార్యక్రమం అగిపోయింది. మూలన పడిన సాంచాలను తిరిగి తెరిపించడానికి.. పరిశ్రమకు రావాల్సిన రూ. 270 కోట్లు బకాయిలను కూడా ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి. మరోవైపు సొంత రాష్ట్రంలోని కార్మికులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వ పెద్దలు కమిషన్లకు కక్కుర్తి పడి.. తమిళనాడుకు, సూరత్ కు ఆర్డర్లు ఇచ్చేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్టు తెలుస్తోంది. రైతాంగ సంక్షోభాన్ని చూసినట్టు నేతన్నల సంక్షోభాన్ని కూడా రాజకీయ కోణంలో కాకుండా.. పేద బడుగు, బలహీన వర్గాలైన నేతన్నల కోణంలో ఆలోచించి వెంటనే పరిష్కరించాలని రాష్ట్రంలోని నేత కార్మికుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు వెల్లడించారు.

## కొమురంభీం జిల్లాలో ఏనుగు బీభత్సం



మృతుడు పోషన్న

అక్కడికక్కడే మృతి చెందారు. కాగా, నిన్న ( బుధవారం ) చింతల మానేపల్లి మండలం బోరేపల్లి గ్రామంలో శంకర్ అనే రైతుపై దాడి చేసి అక్కడికక్కడే చంపి వేసిన ఘటన మరిచిపోక ముందే.. నేటి ఉదయం కారు పోచయ్యపై దాడి చేసి చంపేయడంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఏనుగు దాడికి ఇద్దరు మృతి మరణించారు. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారులు కోరారు.ఇక, చింతలమానేపల్లి, పెంచికల్ పేట్, బెజ్జూర్ మండలాల్లో ఫారెస్ట్ అధికారులు డప్పు చాటింపు వేయిస్తున్నారు. పోలాల వైపు ఎవరు కూడా వెళ్లొద్దని పిలుపునిచ్చారు. ఏనుగు సంచారం నేపథ్యంలో అలెర్ట్ అయ్యారు. నిన్న టి నుంచి జిల్లాలో ఏనుగు సంచరిస్తుండటంతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మహారాష్ట్ర వైపు నుంచి వచ్చిన ఏనుగు.. 24 గంటల వ్యవధిలోనే ఇద్దరి ప్రాణాలు తీసింది అని అటవి శాఖ అధికారులు వెల్లడించారు.

# ఆర్గానిక్ ప్రమాద బాధితులకు హరీష్ పరామర్శ

## మృతుల కుటుంబాలకు 50 లక్షలు ఇవ్వాలని డిమాండ్

సంగారెడ్డి,ఏప్రిల్4 (ప్రజా మంటలు): ఆర్గానిక్ పరిశ్రమ పేలుడులో క్షతగాత్రులై ఎంఎన్ఆర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, సునీత లక్ష్మారెడ్డి, మెదక్ భారాస అభ్యర్థి వెంకటరామరెడ్డి పరామర్శించారు. మృతుల కుటుంబాలకు రూ. 50 లక్షలు, క్షతగాత్రులకు రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. మృతి చెందినవారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సంస్థ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. తక్షణమే ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి క్షతగాత్రులు ఎక్కడెక్కడున్నారో లెక్కతేల్చాలన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని



డిమాండ్ చేశారు. మృతుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, ఇలాంటి ఘటనలు మరోసారి జరగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రమాద ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని, యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, మంత్రుల పరామర్శలు, కంటితుడుపు చర్యలు పనికిరావని చెప్పారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని చందాపూర్ గ్రామ శివారులో ఎస్ బి ఆర్గానిక్ రసాయన పరిశ్రమలో బుధవారం బాయిలర్ ఆయిల్ రియాక్టర్ పేలి సంస్థ డైరెక్టర్‌తో సహా ఆరుగురు మృతి చెందిన విషయం తెలిసిందే.




## కేజ్రీవాల్‌కు ఢిల్లీ కోర్టులో ఊరట

అంశం కేజ్రివాల్ వ్యక్తిగతంగా నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది కోర్టు తెలిపింది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఈడీ కస్టడీలో ఉన్నందున కేజ్రీవాల్‌ను సీఎం పదవి నుంచి తొలగించాలని కోరుతూ వారం రోజుల క్రితం ఢిల్లీ హైకోర్టులో పిల్ దాఖలైంది. హిందూ సేన జాతీయ అధ్యక్షుడు, సామాజిక కార్యకర్త విష్ణు గుప్తా ఈ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. ఈ అంశంలో ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని తెలిపింది. దీనిపై దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ లేదా రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని జస్టిస్ మన్మోహన్, జస్టిస్ మన్మీత్ ప్రీతమ్ సింగ్ అరోడాతో కూడిన బెంచ్ తెలిపింది. దీంతో జైలు నుంచే బాధ్యతలు నిర్వర్తించే అవకాశం కేజ్రీవాల్‌కు కలిగింది. కాగా ఢిల్లీ సీఎంగా కేజ్రీవాల్‌ను తొలగించాలంటూ పిల్ దాఖలు కావడం ఇది రెండోసారి కావడం గమనార్హం. . సూరజ్ సింగ్ యాదవ్ అనే వ్యక్తి మార్చి28న పిటిషన్ దాఖలు చేయగా దానిని న్యాయస్థానం కొట్టివేసింది.

# వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్‌కు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ వినతి పత్రం

**జగిత్యాల ఏప్రిల్ 04 (ప్రజామంటలు):** జగిత్యాల మున్సిపల్ చైర్మన్ ఎన్నిక కోసం తేదీ 28-02- 24 న జరిగిన ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న బిఆర్ఎస్ కౌన్సిలర్లు 9 మంది బిఆర్ఎస్ పార్టీ సూచించిన అభ్యర్థికి బదులు పార్టీ విప్ ను ధిక్కరించి ఇతరులకు ఓటు వేసి పార్టీ విప్ ను ధిక్కరించారు. వీరిపై చట్టబద్ధమైన చర్యలు తీసుకొనుటకు జిల్లా కలెక్టర్ గారికి, రిటర్నింగ్ అధికారి (జెడ్పిసిఈఓ) గారికి అదేరోజు ఫిర్యాదు దాఖలు చేయడం జరిగింది. ఇప్పటివరకు ధిక్కరించిన కౌన్సిలర్ల పై ఎలాంటి చర్యలు తీసుకొనబడలేదు, కావున వెంటనే చట్టబద్ధమైన చర్యలు వారిపై తీసుకోవాలని కోరారు.

**అదనపు కలెక్టర్ కు..**

జగిత్యాల పట్టణంలో హరితహారం కింద చేపట్టబడిన రోడ్డుకు ఇరువైపులా మరియు ట్రాఫిక్ ఐలాండ్ లలో, రోడ్డు డివైడర్లలో ,చెరువు కట్టల పైన, మొదలగు వాటిపైన చేపట్టిన చెట్ల పెంపకం మరియు పట్టణంలో వివిధ ప్రాంతాలలో నూతనంగా ఏర్పడిన పార్కులలో ప్రస్తుత వేసవికాలం వలన చెట్లకు సరైన నీటి వసతి లేక ఎండిపోవుచున్నవి కావున వెంటనే మొక్కలకు అవసరమైన నీటి సరఫరా కల్పించాలని,చెట్లను రక్షించాలని కోరుతున్నాము. జగిత్యాల పట్టణంలో పరిశుభ్రత కార్యక్రమం చాలా నిర్లక్ష్యంగా కొనసాగుతున్నది అని, ముఖ్యంగా నూతనంగా ఏర్పడిన మార్కెట్లు మరియు టవర్ వద్దగల పాత మార్కెటు మరియు రైతు బజార్ నందు పరిశుభ్రత లేక దుర్గంధం ఏర్పడుతున్నది కావున వెంటనే ప్రత్యేక శ్రద్ధ వహించి పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు. జగిత్యాల పట్టణ మున్సిపల్ పరిధిలో గతంలో కీ.శే. గౌరవ చొక్కారావు ఎంపీగా ఉన్న కాలంలో ఐడిఎస్ ఎంటి నీధుల నుండి మంజూరు చేసిన నిధుల నుండి వాణిజ్య దుకాణ సముదాయం నిర్మించబడినది. వీటిని కొందరు అర్హులకు కిరాయికి ఇవ్వడం ద్వారా వారికి జీవనోపాధి మరియు మున్సిపాలిటీకి ఆదాయం చేకురుతుందని వాటి ఉద్దేశం. కానీ ఇట్టి వాణిజ్య సముదాయములోని షాపులను ఎవరైతే లీజు తీసుకున్నారో వారు కాకుండా ఏలాంటి అధికారంలేని, ఇతరులు అట్టి వాణిజ్యసముదాయాలను ఆక్రమించుకున్నట్టు దృష్టికి వచ్చిందని, అట్టివారికి ప్రభుత్వ పరంగా ఎలాంటి ఉత్తర్వులు గాని, అగ్రిమెంట్లు గానీ లేవు అని మరియు ఆక్రమించుకున్న వ్యాపారస్తులు అద్దెను చెల్లించక ఇతరులకు కిరాయిలకు ఇస్తున్నారని తెలిసినది అలాగే ఆక్రమణదారులు ఎలాంటి అనుమతి పొందకుండా ఇట్టి దుకాణంలను తమకు ఇష్టం వచ్చినట్లుగా రి డిజైన్ చేసుకుంటున్నారు కావున జిల్లా కలెక్టర్ ఇట్టి విషయంలో తక్షణ విచారణ చేపట్టి అక్రమన దారులను తొలగించి వారి నుండి కిరాయిలు వసూలు చేసి మున్సిపల్ అభివృద్ధికి చొరవ చూపాలని కోరారు. జగిత్యాల చలిగల్ మ్యాంగో మార్కెట్ కి ఈ సీజన్లో పెద్ద ఎత్తున మామిడి పంట కోతకు వచ్చే అవకాశం ఉందని,దీని కొరకు మ్యాంగో, పండ్ల కొనుగోలుదారులకు మరియు అమ్మకం దారులకు తగిన సౌకర్యాలు సంబంధిత అధికారులకు ఉత్తర్వులు జారీచేసి అన్ని అవసరమగు వసతులు ముందుగానే కల్పించాల్సిందిగా కోరారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్

**సైదాపూర్ ఏప్రిల్ 04 (ప్రజామంటలు):** సైదాపూర్ మండలంలోని పెర్కపల్లి మాజీ సర్పంచ్ బత్తుల సరోజన-లక్ష్మీనారాయణ దంపతుల కుమార్తె శిరీష వివాహం రాజుతో గురువారం గొల్లగూడెం గ్రామంలో జరిగింది. ఈ వివాహానికి హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితెల సతీష్ కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు సోమారపు రాజయ్య, మాజీ ఎంపీపీ పొడిశెట్టి వెంకట్రాజ్యం, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది ముద్దమల్ల సుధాకర్, దూల సురేష్, బత్తుల సదానందం, మోహన్, వేముల రవీందర్, అంబాల కొమురయ్య తదితరులు ఉన్నారు.

# ఖమ్మం కాంగ్రెస్‌లో ఎంపీ టికెట్ ముసలం

**టిక్కెట్ చిక్కుముడి విప్పేదెలా**

**సీటు కోసం ముగ్గురు మంత్రుల పట్టు**

**ఎటూ తేలని ఖమ్మం ఎంపి పంచాయితీ**

**ఖమ్మం, ఏప్రిల్ 04 (ప్రజామంటలు):** ఖమ్మం కాంగ్రెస్‌లో ఎంపీ టికెట్ ముసలం పుట్టించింది. జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు తమ కుటుంబసభ్యులకు టికెట్ ఇప్పించుకొనేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. దీంతో జిల్లాకు చెందిన ఇతర కాంగ్రెస్ నేతలు గుర్రుగా ఉన్నారు. ఎంపీ సీటు కూడా మంత్రుల కుటుంబాలకే ఇస్తే ఇక తమ పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇలా ఖమ్మం లోక్‌సభ సీటుకు కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిక విషయమై పీటముడి పడింది. ఇది తేలడానికి మరికొంత సమయం పట్టే అవకాశం ఉంది. పార్టీలో చేరే సమయంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఇచ్చిన హామీ మేరకు ఆయన సోదరుడికి టికెట్ ఇవ్వాలని కొందరు, ప్రభుత్వంలో ముఖ్య స్థానాల్లో ఉన్న వారి కుటుంబ సభ్యులకు కాకుండా వేరొకరికి అవకాశమివ్వాలని మరికొందరు ప్రతిపాదిస్తున్న నేపథ్యంలో ఈ సీటుపై నిర్ణయం తీసుకోవడానికి మరో ఐదారు రోజులు పట్టవచ్చని తెలుస్తోంది. సోమవారం జరిగిన కాంగ్రెస్ ఎన్నికల కమిటీ (సీఈసీ) సమావేశానికి రాహుల్ గాంధీ హాజరుకాకపోవడంతో ఆయనతో చర్చించిన తర్వాత తుది నిర్ణయం తీసుకోనున్నారు. కరీంనగర్, హైదరాబాద్ లోక్‌సభ స్థానాలకు అభ్యర్థుల విషయమై దాదాపు నిర్ణయానికి వచ్చినా.. ఖమ్మం అభ్యర్థి ఎంపిక ప్రభావం కరీంనగర్ అభ్యర్థిపై పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌కు పార్టీ జిల్లా అధ్యక్షుడు షమీర్ ఉల్లా పేరును ఖరారు చేసినట్లు సమాచారం. కరీంనగర్ స్థానానికి పలువురు పోటీ పడినా మొదటి నుంచీ రేసులో ఉన్న ప్రవీణ్‌రెడ్డి, వెలిచాల రాజేందర్‌రావుల పేర్లే తుది పరిశీలనకు వచ్చినట్లు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికల్లో హుస్నాబాద్ సీటును పొన్నం ప్రభాకర్‌కు ఇచ్చినప్పుడు ప్రవీణ్‌రెడ్డికి ఎంపీగా పోటీకి అవకాశం ఇస్తామని పార్టీ హామీ ఇచ్చింది. ఈ మేరకు ఆయన పేరునే ఖరారు చేసినా, ఖమ్మం అభ్యర్థి ఎవరో తేలిన తర్వాత సామాజిక సమీకరణాలను కూడా పరిగణనలోకి తీసుకొని కరీంనగర్ అభ్యర్థిని ఎంపిక చేస్తారని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఇతర పార్టీల నుంచి వచ్చినవారికి టికెట్లు ఇచ్చారని, ఇప్పుడు కూడా అదే జరిగితే తాము ఎప్పటికీ ఇలాగే ఉండాలా? అని పాత కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ అదే పంథాను అనుసరించడం పార్టీకి మంచిది కాదని సూచిస్తున్నట్టు తెలిసింది. ఇవన్నీ పరిగణనలోకి తీసుకున్న కాంగ్రెస్ హైకమాండ్ కూడా ఈ ముగ్గురికి కాకుండా ఈసారి వేరే వ్యక్తికి ఇవ్వడమే సరైన నిర్ణయమని భావిస్తున్నట్లు సమాచారం. ఖమ్మం ఎంపీ అభ్యర్థిత్వంపై నేడో, రేపో, తుది నిర్ణయం తీసుకోనుంది. రాష్ట్రంలోనే చైతన్యవంతమైన ఓటర్లు ఉన్న ఖమ్మం జిల్లాలో ఎంపీ సీటు కోసం మహామహులు పోటీపడుతున్నారు. తమ వారికి టికెట్ ఎలాగైనా ఇప్పించుకోవాలని జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. ఈ సీటు విషయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తన భార్య నందిని కోసం, మంత్రి



పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన సోదరుడు ప్రసాద్ రెడ్డి కోసం, మరో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన కుమారుడి కోసం పోటీపడుతున్నారు. అయితే.. తమకు అందిన అభ్యర్థుల జాబితాను పరిశీలించిన కాంగ్రెస్ అధిష్టానానికి.. ఖమ్మం అభ్యర్థి ఎంపిక కొంత ఇబ్బందికరంగా మారినా.. అంతిమంగా సామాజిక సమీకరణల ఆధారంగా టిక్కెట్ కేటాయించాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ముగ్గురు మంత్రులలో ఏ ఒక్క కుటుంబానికి సీటు కేటాయించినా అంతర్గతంగా పార్టీ ప్రయోజనాలకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందని భావించిన అధిష్టానం, ప్రత్యామ్నాయ అభ్యర్థుల పేర్లను పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది. రాజకీయంగా ఇప్పటికే మంత్రి పదవులను అనుభవిస్తున్న వారి కుటుంబాలకు ఎంపీ టిక్కెట్ కేటాయించడం వల్ల సాధారణ ఓటర్లకు తప్పుడు సంకేతాలు వెళ్తాయని ఏఐసీసీ పెద్దలు భావిస్తున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో ఎలాంటి విమర్శలకు తావు లేకుండా సామాజిక సమీకరణల ఆధారంగా నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఖమ్మం ఎంపీ అభ్యర్థి ఎంపిక విషయంలో ఇంతకాలం ఆలస్యం కావడానికి కూడా ఇదే కారణమని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దాదాపు గత నాలుగు దశాబ్దాల కాలంగా ఖమ్మం ఎంపీ స్థానంతోపాటు ఆ పరిధిలో ఉన్న అసెంబ్లీ స్థానాలలో సైతం ఓసీలకు, ఎస్సీలకు, ఎస్టీలకు ప్రాతినిధ్యం వహించే అవకాశం దక్కింది. అయితే.. ప్రాతినిధ్యం విషయంలో తమకు ఇంత వరకూ ఏ మాత్రం న్యాయం జరగలేదన్న తీవ్ర అసంతృప్తి బీసీల్లో నెలకొంది. ఈ నియోజకవర్గంలో మొత్తం 16 లక్షలకు పైగా ఓటర్లు ఉండగా.. అందులో దాదాపు 9 లక్షలు బీసీ ఓటర్లున్నారు. ఈ నేపథ్యంలో ఖమ్మం పార్లమెంట్ స్థానానికి దరఖాస్తు చేసుకున్న బీసీ అభ్యర్థుల పేర్లను అధిష్టానం క్షుణ్ణంగా పరిశీలించినట్టు తెలిసింది. అందులో యాదవ సామాజిక వర్గానికి చెందిన నాగ సీతారాములు పేరును పలువురు సీనియర్ నేతలు సూచించినట్టు సమాచారం. ఖమ్మం ఎంపీ నియోజకవర్గ పరిధిలో మూడున్నర లక్షలకుపైగా యాదవ ఓటర్లు ఉండడంతోపాటు ఆయన వివాదరహితుడని, పార్టీని అంటిపెట్టుకుని పని చేస్తున్నాడని, అతనిపై అధిష్టానం సానుకూలంగా ఉన్నట్టు తెలుస్తోంది. రేపు జరగనున్న సీఈసీ సమావేశంలో అతని అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయనున్నట్లు ఏఐసీసీ వర్గాల ద్వారా తెలిసింది. ఖమ్మం లోక్‌సభ సీటుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సతీమణి నందిని, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు ప్రసాద్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుమారుడు యుగంధర్‌తో పాటు పారిశ్రామికవేత్త రాజేంద్రప్రసాద్ తదితరులు పోటీపడ్డారు. ప్రభుత్వంలోని ముఖ్యుల కుటుంబ సభ్యులను మినహాయిస్తే బాగుంటుందనే చర్చ నేపథ్యంలో మాజీ ఎంపీ సురేందర్‌రెడ్డి కుమారుడు రఘురామిరెడ్డి పేరు తెరపైకి వచ్చింది. మొదటి నుంచీ కాంగ్రెస్‌లో ఉండి రాజకీయంగా గుర్తింపు పొందిన కుటుంబం కావడంతో ఈయన పేరును ప్రతిపాదిస్తున్నట్లు తెలిసింది. ఇందుకు రాష్ట్రంలోని ముఖ్యనేత కూడా సానుకూలత వ్యక్తం చేసినట్లు సమాచారం. పొంగులేటికి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ గురించి సోమవారం నాటి సీఈసీ సమావేశంలో కమిటీ చైర్మన్ హరీష్ చౌధరి ప్రస్తావించినట్లు తెలుస్తోంది. పొంగులేటి పార్టీలో చేరే సమయంలో హామీ ఇచ్చిన మేరకు సీట్లు ఇవ్వలేకపోయామని, ఆయన రావడం వల్లే మరికొందరు కూడా పార్టీలో చేరారనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు తెలిసింది. నందిని, ప్రసాదరెడ్డిల అభ్యర్థిత్వాల విషయమై కూలంకషంగా చర్చించినా.. రాహుల్‌గాంధీతో చర్చించిన తర్వాత ఖరారు చేయాలని నిర్ణయించారు. ముఖ్యనేతల కుటుంబ సభ్యులకు కాకుండా వేరే వారికి ఇవ్వాలనుకుంటే రఘురామిరెడ్డి పేరే ప్రధానంగా ఉండే అవకాశం ఉందని, మరో సామాజికవర్గానికి సీటు కేటాయించే అవకాశమూ లేకపోలేదని పార్టీ సీనియర్ నాయకుడొకరు తెలిపారు.

కరీంనగర్ లోక్‌సభకు ప్రవీణ్‌రెడ్డి పేరును దాదాపు ఖరారు చేసినా ఖమ్మం పీటముడి వీడే వరకు ప్రకటించే అవకాశం లేదని తెలిసింది. ఖమ్మంలో ప్రసాద్‌రెడ్డి లేదా రఘురామిరెడ్డికి ఇస్తే కరీంనగర్ అభ్యర్థి ఎంపికపై మళ్లీ చర్చ జరిగే అవకాశం ఉంది. హైదరాబాద్ అభ్యర్థిని కూడా ఆ రెండు స్థానాలతో పాటే ప్రకటించ వచ్చని భావిస్తున్నారు. ఈ నెల ఆరున తుక్కుగూడ బహిరంగసభలో పాల్గొనడానికి రాహుల్‌గాంధీ రానున్నందున ఆ రోజు ఖమ్మం అభ్యర్థిత్వంపై ఆయనతో చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# తెలంగాణ భవన్‌కు వాస్తు దోషం

## మార్పులు చేర్పులు చేస్తున్న పార్టీ

**హైదరాబాద్, ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** భారాస కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌కు వాస్తు మార్పులు చేస్తున్నారు. పార్టీ అధికారం కోల్పోవడంతో పాటు నేతల వలసలు కూడా పెరిగాయి. వాస్తుదోషం కారణంగానే పార్టీకి కష్టాలు వచ్చాయని నేతలు భావిస్తున్నట్టు సమాచారం. దీంతో అవసరమైన మార్పులు.. చేర్పులు చేయాలని నిర్ణయించారు. ఇందులో ప్రధానమైనది కార్యాలయంలోకి వెళ్లే గేటు. తెలంగాణ భవన్ తూర్పు అభిముఖంగా ఉండగా.. వాయువ్య దిశలో ఉన్న గేటు నుంచి రాకపోకలు సాగుతున్నాయి. అలా రావడం మంచిది కాదని, ఈశాన్యం వైపు ఉన్న గేటును ఇకనుంచి రాకపోకలకు వినియోగించాలని నిర్ణయించారు. అందుకు అనుగుణంగా ఈశాన్యం వైపు ఉన్న గేటును సిద్ధం చేస్తున్నారు. వాహనాల రాకపోకలు సాగించేందుకు వీలుగా ర్యాంపు నిర్మిస్తున్నారు. వీధి పోటును దృష్టిలో ఉంచుకొని లక్ష్మీనరసింహస్వామి చిత్రంతో కూడిన ఫ్లెక్సీని కూడా గేటుకు ఏర్పాటు చేశారు. రాకపోకలను వాయువ్యం నుంచి ఈశాన్యం వైపునకు మార్చడానికి ట్రాఫిక్ సమస్య కూడా కారణమని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 12 వైపు వెళ్లే ప్రధాన రహదారి వెంట వాహనాల రాకపోకలు భారీగా పెరిగాయి. దీంతో తెలంగాణ భవన్‌లోకి వాహనాలు వెళ్లేందుకు ఇబ్బంది ఎదురవుతోంది. ఒకటి, రెండు వాహనాలు కూడా వాయువ్యం దిశలో ఉన్న గేటు వద్ద కాసేపు కూడా నిలిపి ఉంచే పరిస్థితి లేదు. దీంతో ఈశాన్యం గేటును రాకపోకలకు ఉపయోగించడం ద్వారా ట్రాఫిక్ సమస్యను అధిగమించవచ్చని భావిస్తున్నారు. వీటితో పాటు ప్రాంగణం లోపల కూడా అవసరమైన మేరకు స్వల్ప మార్పులు.. చేర్పులు చేస్తున్నారు.




# పసుపు బోర్డుపై అసత్య ప్రచారం వద్దు

**కాంగ్రెస్ నేతలకు గెజిట్ పత్రాన్ని చూపెట్టిన శ్రావణి**

**40 ఏళ్లలో జగిత్యాల ఏం అభివృద్ధి చెందిందో చెప్పాలి**

**ఎంపీగా ఓడితేనే మంత్రి అవుతారు అప్పుడైన అభివృద్ధి చేయండి**

**ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి హితవు**

**జగిత్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** మీ హయాంలో చెరుకు, పసుపు, మామిడి రైతులు నష్టపోయారని రైతులను మభ్యపెట్టి మోసం చేయకండని, పసుపు రైతు కళ్ళలో ఆనందం ఉంటే మీ కళ్ళలో ఎందుకు నిప్పులు చేరుగుతున్నారని నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి ని ఉద్దేశించి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి మాట్లాడారు.గురువారం జగిత్యాల లో బీజేపీ నాయకులతో కలిసి శ్రావణి విలేకరులతో మాట్లాడారు.అధికారం వచ్చాక మీ ఇంటి ముందు రోడ్డు వేయించుకున్నారు కానీ జగిత్యాల పట్టణ ప్రధాన యావర్ రోడ్డు సంగతి మర్చిపోయారని గుర్తు చేశారు.నేను చైర్మన్ గా ఉన్నప్పుడు యావార్ రోడ్డు 100 ఫీట్లకు గెజిట్ తీసుకువచ్చాము 40 ఏళ్ల రాజకీయంలో మీరు ఏం చేశారని ప్రశ్నించారు. జగిత్యాల గంజాయికి గేట్ వేగా మారిందని,ఆడపిల్లలు ఇంటికి రాత్రి సమయంలో క్షేమంగా తిరిగి వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కాస్త నోరు అదుపులో పెట్టుకోవాలి, మీరు చదువుకున్న మేధావులు మీరు అదుపుతప్పితే మేము నోరు తెరవాల్సి ఉంటుందని ఆమె హెచ్చరించారు.భారత దేశంలో ఎక్కడా లేని పిఎఫ్ఐ జగిత్యాల్లో పెంచి పోషించింది మీ హాయంలో కాదా అని శ్రావణిప్రశ్నించారు. బీడీ కార్మికులకు మీరు 100 రోజుల హామీలో ఇస్తా అన్న 4వేల రూపాయల పెన్షన్ ఇచ్చిన తర్వాత ఈ ఎస్ ఐ హాస్పిటల్స్ గురించి మాట్లాడండని శ్రావణి సూచించారు. భారాస హయాంలో మొసలి కన్నీరు కార్చిన కాంగ్రెస్ ఇప్పుడు రైతులకు అన్యాయం చేస్తుందని విమర్శించారు.నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడిగా అర్వింద్ 2019 లో ఎంపీగా గెలుపొందిన తర్వాత నాలుగున్నర ఏళ్ల కాలంలో ఏకంగా ఆరు ఆర్వోబీలు , ఒక ఆర్ యూబి మొత్తంగా 7 మంజూరు చేయించారని, అందులో ఆర్మూర్ ప్రాంతంలో ఉన్న గోవింద్ పేట్ ఆర్వోబీ ఏడాది క్రితం ప్రారంభించబడి, ప్రస్తుతం వినియోగంలో ఉందనన్నారు.అదేవిధంగా ఆర్మూర్ మామిడిపల్లి నేషనల్ హైవే దగ్గర్లో ఉన్నటువంటి ఆర్వోబీ మరో నెల రోజుల్లో ప్రారంభానికి సిద్ధంగా ఉంది. నిజామాబాద్ నగర ప్రజల



దశాబ్దాల కల అయిన మాధవ్ నగర్ ఆర్వోబీ, మాక్లూర్ మండలంలోని మామిడిపల్లి వద్ద గల ఆర్వోబీల పనులు గత రాష్ట్ర ప్రభుత్వం అనుమతుల నిర్మాణ పనుల్లో జాప్యం చేయకుండా ఉండి ఉంటే ఈనాటికి ప్రారంభమై ఉండేవని తెలిపారు. మాధవ నగర్ ఆర్వోబీ మాత్రం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య 50:50 శాతం వాటా నిధులతో మంజూరైందన్నారు. మోడీ సైనికుడు అరవింద్ ను గెలిపిస్తే కేంద్రమంత్రి అయి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తారని అందుకు ప్రజలు ఆశీర్వదించాలని శ్రావణి కోరారు. ఈ సమావేశంలో జగిత్యాల పట్టణ అధ్యక్షులు రంగు గోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముద రాజు, జగిత్యాల పట్టణ మహిళ మోర్చా అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దెల గంగరాజం, పుష్ప రెడ్డి, తిరుపతి, పూరేల్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు తుక్కుగూడ సెంటిమెంట్!

గత ఎన్నికల్లో విజయఢంకా మోగించిన కాంగ్రెస్ పార్టీకి సెంటిమెంట్ పట్టుకుంది. అదే తుక్కుగూడ. గత ఎన్నికల్లో తుక్కుగూడా నుంచే కాంగ్రెస్ ఎన్నికల హామీలను ప్రకటించింది. ఆరు గ్యారెంటీలను సోనియాతో ప్రకటించారు. ఇది బాగా కలసి వచ్చింది. దీంతో అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించింది. కాంగ్రెస్ తెలంగాణలో అధికారం హస్తగతం చేసుకుంది. దివంగత వైఎస హయాంలో చేవెళ్ల సెంటిమెంట్ ఉండేది. ఆయన ఏ పనిచేసినా అక్కడినుంచే మొదలు పెట్టారు. చేవెళ్ల నుంచే పాదయాత్ర చేసి విజయం సాధించారు. ఇప్పుడు కాంగ్రెస్‌కు తుక్కుగూడ బాగా కలసివచ్చింది. అందుకేనేమో మరోమారు పార్లమెంట్ ఎన్నికల ముందు ఇక్కడి నుంచే కాంగ్రెస్ ఎన్నికల సభ నిర్వహించింది. దేశ ముఖచిత్రాన్ని మార్చివేసే కీలకమైన లోక్‌సభ ఎన్నికలకు తెలంగాణ గడ్డ మీద నుంచే ఎన్నికల శంఖారావం ఊదాలని కాంగ్రెస్ నిర్ణయించింది. ఇక్కడే జాతీయస్థాయి మేనిఫెస్టో విడుదల చేయబోతున్నారు. పదేళ్ల పాటు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్.. నరేంద్ర మోదీ నేతృత్వంలోని పదేళ్ల ఎన్డీఏ పాలనకు చరమగీతం పాడాలనే కృతనిశ్చయం తో ఉంది. ఈ క్రమంలోనే లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన మేనిఫెస్టోను తెలంగాణ గడ్డమీద, అదీ శాసనసభ ఎన్నికలకు సమరశంఖం పూరించిన తుక్కుగూడ వేదికగానే విడుదల చేయాలని నిర్ణయించింది. ఈ సెంటిమెట్‌ను బాగా నమ్ముకున్న కాంగ్రెస ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధిస్తామన్న ధీమా తో ఉన్నారు. ఇదే జరిగితే తెలంగాణ కాంగ్రెస్‌కు కూడా కలసివచ్చే అంశంగానే చూడాలి. ఈ నెల 6వ తేదీన తుక్కుగూడలో 'జనజాతర' పేరిట నిర్వహించే భారీ బహిరంగ సభలో మేనిఫెస్టోతో పాటు తాము అధికారంలోకి వస్తే అమలు చేయనున్న అయిదు గ్యారంటీలను కాంగ్రెస్ అగ్ర నాయకత్వం ప్రకటించనుంది. అందుకే సిఎం రేవంత్ సహా



మంత్రులు తుక్కుగూడా ఏర్పాట్లపై దృష్టి సారించారు. తుక్కుగూడలోని 60 ఎకరాల విశాలమైన మైదానంలో జన జాతర బహిరంగ సభను కాంగ్రెస్ నిర్వహించనుంది. మైదానం పక్కనే వాహనాల పార్కింగ్‌కు సుమారు 300 ఎకరాల స్థలం అందుబాటులో ఉంది. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పాలనసాగిస్తున్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన గ్యారంటీల్లో భాగంగా ఇప్పటికే కొన్ని పథకాలను కాంగ్రెస్ అమలు చేస్తోంది. అన్ని వర్గాలకు సంక్షేమం అందజేస్తూ ముందుకు సాగుతున్నట్లు చెబుతోంది ప్రభుత్వం. ఈ నేపథ్యంలో జనజాతర సభకు ఆదిలాబాద్ మొదలు ఆలంపూర్ వరకు, జహీరాబాద్ నుంచి భద్రాచలం వరకు అన్నిగ్రామాలు, పట్టణాలు, నగరాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని సిఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇప్పటికే తుక్కుగూడ జన జాతర సభ ప్రాంగణాన్నిసందర్శించి సభ ఏర్పాట్లను పర్యవేక్షించారు. వాసనసభ ఎన్నికలకు తుక్కుగూడ నుంచే ఏ.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ కమిటీ సమరశంఖం పూరించింది. తెలంగాణ విలీన దినోత్సవాన్ని పురస్కరించుకొని సెప్టెంబరు 17న తుక్కుగూడలో విజయభేరి పేరిట భారీ బహిరంగ సభ నిర్వహించింది. విజయభేరి వేదిక మీద నుంచే సోనియాగాంధీ ఆరు గ్యారెంటీలను ప్రకటించారు. ఆమె ప్రకటించిన ఆరు గ్యారెంటీలు తెలంగాణ ప్రజల విశ్వాసాన్ని చూరగొనడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల్లో ఘనవిజయం సాధించింది. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం కొలువుదీరిందని సెంటిమెంట్ గా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో తమకు కలిసివచ్చిన తుక్కుగూడ నుంచే లోక్‌సభ ఎన్నికలకు సమరశంఖం పూరించాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించినట్లు సమాచారం. తుక్కుగూడ వేదికగా నిర్వహించిన విజయభేరి సభలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నాడు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, డిసెంబరు 9వ తేదీన కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరుతుందని కుండబద్దలు కొట్టి చెప్పారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి ప్రజలంతా ఆహ్వానితులేనని ప్రకటించారు. అవే మాటలను ఆయన ఎన్నికల ప్రచారంలో పదే పదే పునరుద్ఘాటించారు. రేవంత్ రెడ్డి చెప్పినట్లే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. డిసెంబరు 9కి రెండు రోజులు ముందే ఏడో తేదీన రేవంత్ రెడ్డి సర్కార్ కొలువుదీరింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి తుక్కుగూడ వేదికగానే.. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, ఢిల్లీ రాంలీలా మైదాన్‌లో జూన్ 9 న ఎర్రకోటపై జెండా ఎగురవేస్తామని ప్రకటించనున్నట్లు సమాచారం. శాసనసభ ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి చెప్పిన ప్రతి మాట ప్రజల్లో బలమైన ముద్ర వేయడంతో పాటు నిజమవడంతో ఇప్పుడు ఆయన చేసే ప్రకటనలపై ప్రజల్లో, రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. అందుకే తుక్కుగూడ వేదికగా కాంగ్రెస్ ఎన్నికల సమరశంఖం పూరించబోతోంది. ఇక్కడే దేశానికి పలు హామీలు ఇవ్వనుంది. మోడీ నాయకత్వంలో దేశం ఎలా దెబ్బతిన్నదీ వివరించబోతున్నది. కాంగ్రెస్ వస్తే ఏమేం మంచి పనులు చేస్తారో కూడా ప్రకటించబోతున్నది. మోడీని ఎందుకు దూరం పెట్టాలో కూడా వివరించబోతున్నది. కాంగ్రెస్ పార్టీకి సంబంధించినంతవరకు ఈ ఎన్నికలు జీవనమరణ సమస్య లాంటివి. ఈ ఎన్నికల్లో ఓటమి పాలయితే ఇక మోడీని ఆపడం కష్టమే గాకుండా నిలవరించలేమని కాంగ్రెస్ పార్టీకి తెలుసు. అందుకే ఈ ఎన్నికల్లో విజయం లక్ష్యంగా ఇండియా కూటమి కలసి ప ఓటో చేస్తోంది. సీట్ల షేరింగ్‌లో కూడా కాంగ్రెస్ కొంత పట్టువిడుపులతో ముందుకు సాగుతోంది. రేవంత్ రెడ్డి ప్రోద్బలంతోనే తుక్కుగూడను ప్రచారానికి ఎంచుకున్నారు. కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, సోనియా, రాహుల్, ప్రియాంక తదితరలుఉ సమావేశానికి వస్తారు. దక్షిణాదిలో పట్టు సాధించాలని చూస్తున్న బిజెపికి లేదా మోడీకి చెక్క పెట్టేందుకే ఇక్కడ సభను నిర్వహించాలన్న ఆలోచన కూడా ఉండివుంటుంది. మొత్తంగా తుక్కుగూడ కలసివస్తుందా లేదా అన్నది చూడాలి.

## మొద్దుతనం వద్దు



స్వార్థాలు,
మోహాలకు
చేరువై
నీతి,
నియమాలకు
దూరమై,
నైతికవిలువలకు
తిలోదకాలిచ్చి
ఇచ్చినోడిని విడిచిపెట్టి
ఇవ్వనోడిని భయపెట్టి,
సంపన్నులకు సంపద కట్టబెట్టి
సామాన్యుడికి పన్నులు అంటగట్టి,
ప్రసారమాధ్యమాలను చేతబట్టి
నిజాలను మరుగునబెట్టి
చిలకపలుకులు పలికిస్తూ,
విపక్షీయులపై పగబట్టే
ఈ వేళలో...
ప్రశ్నించే గొంతులు అలసిపోయాయి,
ప్రశ్నించాల్సిన గొంతులు
మూగబోయాయి భయంతో...

ఓ యువతా!
హక్కులను కసిగా కబళిస్తూ
పౌరసమాజంపై దాడి జరుగుతోంటే,
రాహువు మింగిన చంద్రునిలా
స్వేచ్ఛ కనుమరుగౌతోంటే,
కష్టాలను అనుభవిస్తున్నావే కానీ
నీలో చలనం లేదే!!
అరాచకాలకను చూసీ చలించని
మనసూ ఒక మనసేనా?
ఆ బ్రతుకూ ఒక బ్రతుకేనా?
ఇంకో విషయం...
బస్తీలు పొమ్మంటున్నాయని
నీకు తెలుసా?
ఎందుకిలా అని ఒక్క క్షణం
ఆలోచించావా?
నువ్వూ నాకెందుకులే
అనుకుంటున్నావా!
ఈ రాజ్యం నీది,భవిష్యత్తూ నీదే.
నీ ప్రగతికై
విజ్ఞతతో,విచక్షణతో, జాగరూకతతో
కార్యశూరుడివై,చైతన్య ధీరునివై
కదంతొక్కు.
నీ జాతి విశాలప్రయోజనాలకై
పాటుపడు.

ఒక్క మాట...
ఓట్ల పండుగ మళ్లీ వచ్చిందిగా.
మన భవితతో ఆడుకునే
ద్రోహులను ఎన్నుకొని
నీ జీవితాన్ని దుర్భరం చేసుకోకు.
ఉన్నత వ్యక్తిత్వం,భావాలున్న
వ్యక్తిని ఎన్నుకొని నీ భవితను
బంగారు బాటగా మలచుకో.

-వేమూరి శ్రీనివాస్
తాడేపల్లిగూడెం,
9912128967




## కథల రచయితలకు ఆహ్వానం

గత రెండున్నార సంవత్సరాలుగా "ప్రజా మంటలు" జాతీయ దినపత్రికలో ప్రతిరోజూ ఒక పిల్లల కథను ప్రచురిస్తున్నవిషయం తెలిసిందే. రెండు తెలుగు రాష్ట్రాలలోని పేరున్న రచయితలతో పాటుగా, కొత్త రచయితలు, విద్యార్థులు కూడా తమ కథలను పంపుతున్నారు. ఒక రచన ప్రచురించడానికి కనీసం 20-30 రోజులు పడుతుందని గ్రహించండి. ప్రచురణ విషయంలో ఉత్తరప్రత్యుత్తరాలకు తావు లేదు. మీ రచనలను నెట్ బ్రౌజింగ్ చేసుకొని www.prajamantalu.com లో ప్రతి రోజు చదువుకోండి. మీరు కూడా మీ కథలను హామీ పత్రంతో, ఈమెయిల్ కు పంపండి.
mantalukathalu@gmail.com

## గ్రహణం



అమ్మాయి పుడుతుందా! అబ్బాయి పుడుతాడా! అనే ఎడతెగని ఆలోచనలతో సతమతమవుతూ ఆసుపత్రి కారిడార్ లో శంకర్ అటూ ఇటూ తిరుగుతున్నాడు. తల్లి, తండ్రి, అన్న ఒక బెంచి మీద కూర్చుని మాటల్లో మునిగి పోయారు.

కొద్దిసేపటికి లోపలి నుంచి సిస్టర్ బయటకు వచ్చి "మీకు అబ్బాయి పుట్టాడు" అని చెప్పింది. శంకర్ మోహన్ విప్పారింది. ఎక్కడ అమ్మాయి పుడుతుందో అని భయం భయంగా ఆలోచిస్తున్నాడు. అమ్మాయి అంటే అంత ఖర్చే. తన అదృష్టం బాగుండి అబ్బాయి పుట్టాడు. గంపెడంత సంతషంతో రూము లోపలికి అడుగు పెట్టాడు. భార్యను పలకరించకముందే ఉయ్యాల వైపు అడుగులు వేశాడు. ఉయ్యాలలో ఉన్న పిల్ల వాడిని చూసి మొహం వివర్ణమైంది. అసహ్యంగా నొసలు ముడి పడ్డాయి. అలాగే బయటకు వెళ్ళిపోయాడు శంకర్. భర్తతో మాట్లాడాలని ఎదురు చూస్తున్న సీత ఏమీ పలక్కుండా బయటికెళ్తున్న శంకర్ ను ఆశ్చర్యంగా చూస్తూ ఉండి పోయింది.

బాబూ! తల్లి బిడ్డ కులాసానా! అంటూ అత్త మామలు ఎదురొచ్చారు. వాళ్ళను చూడగానే శంకర్ కు కోపం తన్నుకొచ్చింది "సీత పోయిన నెలలో మీ ఇంటికి వచ్చింది కదా! అప్పుడు సూర్యగ్రహణం వచ్చింది కదా! అప్పుడు సీతను ఇంట్లో ఉంచకుండా బయట తిప్పారు కదూ! కోపంతో ఉగిపోతూ మామను అడిగారు.

"అదేమిటి శంకర్! గ్రహణం సమయంలో గర్భిణి ని బయట ఎలా తిప్పుతాం. మాకు మాత్రం తెలియదా! అయినా ఇప్పుడా సంగతి దేనికి అడుగుతున్నావు" మామకు అర్థం కాక అడిగాడు.

'ఎందుకా! లోపలికి వెళ్ళి నీ మనవడిని చూసిరా! అప్పుడు తెలుస్తుంది' అదే కోపంతో అన్నాడు.

అప్పటి దాకా అక్కడే కూర్చున్న శంకర్ అమ్మానాన్నలు ముందుకొచ్చి ఏమైందిరా అని అడిగారు. ఏం అయిందో అర్థంకాక శంకర్ అత్తామామలు కూడా అలాగే నిలబడ్డారు.

" చూడమ్మా! వీళ్ళు జాగ్రత్తగా చూడరనే కాన్పుకు నేను వాళ్ళింటికి పంపించనన్నాను. ఏదో ఒక్కసారి మా ఇంటికి తిసుకేల్తనంటే సరేనన్నాను! చూడు పిల్లాడికి ఇప్పుడు గ్రహణం మొర్రి వచ్చింది. మొన్న గ్రహణంలో వీళ్ళు సీతను పట్టించుకోకుండా బయటకు పంపి ఉంటారు" భాదతో ఏడుస్తూ శంకార్ తల్లితో అన్నాడు.

అయ్యో నాయనా! ఏమంటున్నావు. పిల్లాడికి గ్రహణం మొర్రి వచ్చిందా. మగ బిడ్డ పుట్టాడని సంతోష పడుతుంటే ఇదేం ఖర్మరా" అంటూ శంకర్ అమ్మ ఏడుపు మొదలు పెట్టింది.

ఇంతలో శంకర్ తండ్రి, అత్తమామలు లోపలికి వెళ్ళి పిల్లవాడిని చూశారు. పిల్లవాడు ముచ్చటగానే ఉన్నాడు కానీ పై పెదవి మొత్తం చీలిపోయి ఉన్నది. సీతను పట్టుకొని ఆమె తల్లి తండ్రి ఏడవడం ప్రారంభించారు. సీత అయోమయంలో పడి పోయింది. ఏమయిందంటూ ఆదుర్దాగా అడిగింది.

ఉయ్యాల్లో పిల్లాడిని తీసుకువచ్చి సీతకు చూపించింది తల్లి. సీత అప్పటిదాకా పసి వాడిని చూడలేదు. పై పెదవి చీలిపోయి ఉన్న పిల్లవాడిని చూసి సీత కూడా ఏడవడం మొదలుపెట్టింది.

శంకర్ తల్లిదండ్రి శంకర్ తో పాటుగా సీత తల్లిదండ్రుల్ని నిందించటం మొదలు పెట్టారు. గ్రహణ సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి కదా! గర్భంతో ఉన్న పిల్లను బయిట ఎలా తిప్పుతారు. మా వారసుడనే కదా మీకీ చిన్న చూపు. మీ ఇంటికి పంపడమే మా బుద్ధి తక్కువ. సన్న కిరణాలు కూడా రాకుండా బట్టలు కట్టి చీకట్లో ఉంచుతారు మీకేం పట్టలేదు.

సీత తల్లిదండ్రులు కూడా బాధపడుతూ మీ మనవడైతే మాకు మాత్రం మనవడు కాదా! అట్లవద్దు వదినా! మేము బయటికే రానియ్యలేదు సీతని. తలుపులు కూడా తియ్యలేదు గ్రహణం అయిపోయాక ఇల్లంతా శుద్ధి చేశాక స్నానాలు చేశాకనే అన్నలు తిన్నాం. అప్పటి దాకా అన్నలు కూడా వండలేదు. గ్రహణం కాలంలో వండిన పదార్థాలు చెడి పోతాయి కదా! అన్నారు.

మీరంత జాగ్రత్తగా నిష్టగా ఉన్నట్లయితే పిల్లాడికి పెదవి చీలిక ఎట్లోచ్చింది. ఊరికే మాతో మాట్లాడటం కాదు. ఆ పిల్ల వాడిని జీవితాంతం ఎలా సాకలి అసలు పిల్లాడికి ఈ సమస్య ఎట్లోచ్చింది చెప్పండి అంటూ శంకర్ నిలదీశారు.

" నేను చెప్తాను వినండి" అంటూ వెనక నుంచి మాటలు వినపడగానే అందరూ వెనక్కి చూశారు. అక్కడ ఆ హాస్పిటల్ డాక్టర్ ప్రసాద రావు నిలబడి ఉన్నాడు. " ఈ జబ్బు లేదా లోపానికి సూర్యగ్రహణం లేదా చంద్ర గ్రహణం కారణం కాదు. మేనరిక సంభందాల వాళ్ళ ఇలాంటి జబ్బులు రావచ్చు లేదా గర్భం ఏర్పడేటపుడు జరిగే ఉత్పరి వర్తనాల వలన రావచ్చు లేదా అనువంశికంగా తాత ముత్తాతల నాటి జబ్బుల వలన రావచ్చు. క్రోమోజోములు అతుక్కునే విధానాన్ని బట్టి అనేక జబ్బులు వస్తుంటాయి. కారణం చెప్పలేము. కానీ గ్రహణ సమయంలో గర్భిణి బయటకు వచ్చినందుకు మాత్రం ముమ్మాటికీ కాదు.

"గ్రహణం వల్లనే వస్తుందని పూర్వం నుంచి పెద్దోళ్ళు చెప్తున్నారు కదా సార్! మీరు కాదని ఎట్లా చేస్తారు" అంటూ శంకర్ అమాయికంగా డాక్టర్ ను ప్రశ్నించాడు.

" శంకర్ గ్రహాల చలను గురించి కనుక్కోక ముందు పూర్వ కాలం వాళ్ళు ఏర్పరచుకున్న భావన కానీ ఈనాడు మనం గ్రహాల గురించి గ్రహణాల గురించి ఎంతో తెలుసుకున్నాం. ఉపగ్రహాలను విశ్వం లోకి పంపి ఫోన్లు, టివిల వంటివి మాట్లాడటం చూడటం చేస్తున్నాం వరదలు, గాలి వానల్లాంటివి ఎప్పుడు వస్తాయో ఎప్పుడు తగ్గి పోతాయో తెలుసుకుంటు న్నాం. అన్నిటికి మించి చంద్రుని వద్దకు అంగారకుని వద్దకూ యాత్రలు చేస్తున్నాం. కాబట్టి గ్రహణాలకూ ఈ గ్రహణం మొర్రికి ఈ సంబంధం లేదు.

గర్భం ఏర్పడేటపుడు జరిగే కొన్ని ఉత్పరి వర్తనాల వలన ఇవి జరగవచ్చు. దానికేం బాధపడద్దు. ఇప్పుడు వాటికీ ఆపరేషన్లు వచ్చాయి. ఆపరేషన్ వలన ఎలాంటి ప్రమాదం ఉండదు. చీలి పోయిన పెదవిని దగ్గరకు పెట్టి కుట్టేస్తాం. దీని గురించి బాధపడకు డాక్టరు నిదానంగా సావధానంగా వివరించాడు.

" అంతేనా సార్ నీరు చెపితే సరే! మీరే ఆపరేషన్ చేయండి" అన్నాడు శంకర్. మీరు చెపితే మాకు నమ్మకం అంటూ శంకర్ తల్లి దండ్రులూ, సీత తల్లిదండ్రులా తలాడించారు.

డా..కందేపి రాణిప్రసాద్, సిరిసిల్ల..

## కవులకు గమనిక

ప్రజా మంటలు

ఇవి ఎన్ని"కల" రోజులు.
కవులు సమాజాన్ని కదిలించాలి. అందుకే,
ప్రజలను చైతన్యవంతం చేసే కవితలను
ఆహ్వానిస్తున్నాం.
మీ కవితలు ఎన్నికల అంశానికే పరిమితమై
సామాజిక అంశాలాను స్పృశిస్తూ,
10-15 లైన్లకు మించకుండా
ఈ కింది ఈమైల్ కు పంపండి.
mantalukathalu@gmail.com
వీటిని ప్రతిరోజు "ప్రజా మంటలు"
తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రచురిస్తాం.
-ఎడిటర్

# సైబర్ బాధితులకు మెరుగైన సేవలు

## జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్

## పోలీస్ స్టేషన్ వారిగా సైబర్ వారియర్స్ కు ఫోన్స్ , సిమ్ కార్డ్స్ పంపిణీ



జగిత్యాల ఏప్రిల్ 04 (ప్రజామంటలు): సైబర్ నేరాలను త్వరితగతిన పరిష్కరించేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ పేర్కొన్నారు. గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో సైబర్ వారియర్స్ కు ఫోన్లు, సిమ్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రతి పోలీస్ స్టేషన్లో సైబర్ నేరాలపై ప్రత్యేక శిక్షణ పొందిన సైబర్ వారియర్లను నియమించడం ద్వారా సైబర్ నేరాలు కట్టడికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. జగిత్యాల జిల్లాలో 18 పోలీస్ స్టేషన్లో 18 మంది సైబర్ వారియర్స్ ను నియమించడం జరిగిందని అన్నారు. ఈ సైబర్ నేరాల బాధితులకు సైబర్ నేరాల గురైన వెంటనే 1930 లేదా ఎన్ సి ఆర్ పి పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు. బాధితులు ఫిర్యాదులను నమోదు చేయడం ద్వారా నిదితులను గుర్తించడం సులువు అవుతుందన్నారు. సైబర్ మోసాలకు గురైన బాధితులు ఏమాత్రం ఆందోళన చెందవద్దని ఘటన చోటు చేసుకున్న తర్వాత వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు వారికి తగిన సేవలు అందించేందుకు ఇప్పుడు ప్రతి పోలీస్ స్టేషన్లో సైబర్ వారియర్స్ సిబ్బంది అందుబాటులో ఉంచడం జరిగిందని, వారికి ప్రత్యేక ఫోన్ నెంబర్ ఉంటుంది. రద్దీ వల్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930 ను సంప్రదించడంలో కాస్త జాపం జరగడంతో దీన్ని నివారించేందుకు రాష్ట్ర పోలీస్ శాఖ ఈ చర్యలు తీసుకుంటుందని ప్రజలు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డిఎస్పి రంగా రెడ్డి, సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గోన్నారు.

**పోలీస్ స్టేషన్ ల వారీగా సైబర్ వారియర్స్ ఫోన్ నంబర్స్**

| | | | | | |
|---|---|---|---|---|---|
| ధర్మపురి: | 8712657782 | ఇబ్రహీంపట్నం: | 8712657783 | జగిత్యాల్ టౌన్: | 8712657784 |
| కోడిమ్యాల: | 8712657785 | కోరుట్ల: | 8712657786 | మెట్ పల్లి: | 8712657787 |
| మల్లాపూర్: | 8712657788 | రాయికల్: | 8712657790 | గొల్లపల్లి: | 8712657791 |
| సారంగాపూర్: | 8712657792 | కథలాపూర్: | 8712657793 | మల్యాల: | 8712657794 |
| పెగడపల్లి: | 8712657795 | వెల్గటూర్: | 8712657796 | బీర్పూర్ : | 8712657797 |
| బుగ్గారం: | 8712657798 | మేడిపల్లి: | 8712657799 | జగిత్యాల రూరల్: | 8712657800 |



# ధర్మవరంలో బిజెపి రోడ్ షో

**ధర్మవరం ఏప్రిల్ 04 (ప్రజామంటలు):** ధర్మవరం అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి వై. సత్య కుమార్ రోడ్ షో ర్యాలీలో హిందూపురం ఎంపీ అభ్యర్థ బి. కే పార్థసారథి, బిజెపి సీనియర్ నాయకులు పార్థసారథి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, అనంతపురం జిల్లా అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాసులు తో కలిసి ధర్మవరం బిజెపి ర్యాలీలో బిజెపి మహిళా మోర్చా ఏపీ వైస్ ప్రెసిడెంట్ వనగుంది విజయలక్ష్మి పాల్గొన్నారు.

## ఈనెల 6న తెలంగాణ జన జాతర బహిరంగ సభ

# విజయవంతం చేయాలి



**మహాదేవపూర్ ఏప్రిల్ 04 (ప్రజామంటలు):** మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ కమిటి అధికార ప్రతినిధి భాస్కర వెంకటరమణ ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ... రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ లో పిసిసి అధ్యక్షుడు, ముఖ్య మంత్రి, రేవంత్ రెడ్డి అధ్వర్యంలో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ యొక్క జాతీయ మెనిఫెక్టో విడుదల కార్యక్రమం కు ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు రాహుల్ గాంధీ శ్రీమతి ప్రియాంక గాంధీ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు హాజరు అవుతున్నారు. ఈ జన జాతర బహిరంగ సభలో రాష్ట్రానికీ సంబంధించిన పలు విషయాలను జాతీయ కాంగ్రెస్ మేని ఫెక్టో ఛైర్మెన్, మంత్రి శ్రీధర్ బాబు రూపొందించిన తెలంగాణ రాష్ట్రానికీ సంబంధించిన జాతీయ మేనిఫెక్టో ను కాంగ్రెస్ పార్టీ అతిరథ మహారథులు అవిస్కరించ నున్నారు. కావున మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ పరిధి లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అన్ని అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, శ్రీధర్ బాబు అభిమానులు తుక్కుగూడ జన జాతర బహిరంగ సభలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

# ఆంధ్రజ్యోతి రిపోర్టర్‌కు పరామర్శ



**జగిత్యాల ఏప్రిల్ 04 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ ఆంధ్రజ్యోతి రిపోర్టర్ మోరపెల్లి ప్రదీప్ కుమార్ అనారోగ్యంతో జగిత్యాల హాస్పిటల్ లో చికిత్స పొంది ఇంటికి వెల్లాగా గురువారం వారిని ఇంటి వద్ద కలిసి జగిత్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు మోరపల్లి సత్యనారాయణ రావు పరామర్శించారు. జిల్లా ఓబీసీ అధ్యక్షులు కొక్కు గంగాధర్ జగిత్యాల రూరల్ మండలం అధ్యక్షులు నలువాల తిరుపతి జిల్లా చేనేత సెల్ కన్వీనర్ కొక్కుల గణేష్ దుమల దేవయ్య పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు..

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షం లో కాంగ్రెస్ పార్టీ లో చేరిన బీఆర్ఎస్ ప్రతినిధులు



**వేలేర్ ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** హైదరాబాద్ ముఖ్యమంత్రి నివాసంలో స్టేషన్ ఘనపూర్ నియోజ కవర్గం భారతరాష్ట్ర సమితి కు చెందిన సుమారు 1000 మంది ప్రజాప్రతినిధులు పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కండువా కప్పి ఆహ్వానం పలికారు. నియోజకవర్గంలో 4 గురు జడ్పీటీసీలు లింగాలఘనపూర్ జడ్పీటీసీ వంశీ చందర్ రెడ్డి, రఘు నాథపల్లి జడ్పీటీసీ బొల్లం అజయ్, జఫ్ఫర్గఢ్ జడ్పీటీసీ బేబీ శ్రీనివాస్, ధర్మసాగర్ జడ్పీటీసీ పిట్టల శ్రీలత సత్యనారాయణ పార్టీలో చేరారు. అదేవిదంగా వేలేరు ఎంపీపీ సమ్మి రెడ్డి చిల్పూరు ఎంపీపీ సరితా బాలరాజు, ఘనపూర్ ఎంపీపీ రేఖా గట్టయ్య, జఫ్ఫర్గఢ్ ఎంపీపీ సుదర్శన్ పార్టీలో చేరారు.పీఏసీఎస్ చైర్మన్లు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు,వైస్ ఎంపీపీ లు,అనేకమంది ఎంపీటీసీ లు,సర్పంచులు కడియం శ్రీహరి గారి నాయ కత్వంలో డా.కడియం కావ్య గారి అభ్యర్థిత్వాన్ని బల పరుస్తూ దాదాపు 70 శాతం బీఆర్ఎస్ పార్టీ కి చెందిన ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం లో నాపై విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారందరికీ స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృతజ్ఞతలు తెలిపారు.

# జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ లో బంగారు పతకం సాధించిన స్రవంతి

## అభినందించిన డీఈఓ అబ్దుల్ హై



**వేలేర్ ఏప్రిల్ 04 (ప్రజామంటలు):** వేలేరు మండలంలోని కేజీబీవీ స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని స్రవంతి జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ క్రీడలో బంగారు పతకం సాధించగా ఆ విద్యార్థిని హనుమకొండ జిల్లా డీఈవో అబ్దుల్ హై అభినందించారు. వేలేరు మండలంలోని కేజీబీవీ స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని స్రవంతి గత నెల 29 నుంచి ఈనెల 1వ. తేదీ వరకు మహారాష్ట్రలోని ఔరంగాబాద్ లో జరిగిన జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ సబ్ జూనియర్ తెలంగాణ రాష్ట్ర బాలికల జట్టు తరపున పోటీల్లో పాల్గొని బంగారు పతకం సాధించిన స్రవంతిని గురువారం ఘనంగా సన్మానించారు, అలాగే పీఈటి కిరణ్మయిని మరియు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ స్రవంతిని పాఠశాల సిబ్బందిని హనుమకొండ జిల్లా డీఈవో అబ్దుల్ హై, జిఇసిఓ సునీత మేడం మరియు హనుమకొండ జిల్లా సాఫ్ట్బాల్ సెక్రెటరీ తాబేటి రాజేందర్ అభినందించారు.

## కలెక్టర్ కార్యాలయంలో నేడు జగ్జీవన్ రామ్ జన్మదిన వేడుకలు



**జగిత్యాల ఏప్రిల్ 04 (ప్రజామంటలు):** బాబు జగ్జీవన్ రామ్ జన్మదిన వేడుకను అధికారికంగా ఈ నెల 5 న సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు.

## మోడల్ స్కూల్ లలో వచ్చే విద్యా సంవత్సరంలో 6,7,10 తరగతులలో మిగులు అడ్మిషన్లకు ఈనెల 7న అర్హత పరీక్ష



**జగిత్యాల ఏప్రిల్ 04 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర మాడల్ స్కూళ్ళలో వచ్చే విద్యా సంవత్సరంలో 6 వ తరగతి, మిగిలిపోయిన 7 నుండి 10 వ తరగతులలో అడ్మిషన్లు పొందుటకు అర్హత పరీక్ష ఈ నెల 7 న నిర్వహించుటకు పూర్తీ ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ఆదేశించారు. 2024-25 విద్యా సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర మాడల్ స్కూళ్ళలో అడ్మిషన్లు పొందుటకు 6 వ తరగతి, మిగిలిపోయిన 7 నుండి 10 వ తరగతిలలో ప్రవేశపరీక్షను ఈ నెల 7 న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 6 వ తరగతిలో చేరుటకు ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు, 7:00 నుండి 10 వ తరగతి వరకు మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షల నిర్వహణకు ఆయా కేంద్రాలలో పోలీస్ శాఖ ద్వారా బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్ష సమయంలో విద్యుత్ లో అంతరాయం కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతీ పరీక్ష కేంద్రంలో మెడికల్ కిట్ తో పాటు ఏ.ఎన్.ఎం.లను డిప్యూట్ చేయవలసిందిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతం నుండి వచ్చే విద్యార్థులు కోసం నిర్ణీత సమయానికి ముందు విద్యార్థులు రవాణ కోసం రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ షెడ్యుల్ ప్రకారం బస్సులను నడిపించాలని అన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో పరీక్ష నిర్వహించే కేంద్రాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ప్రవేశ పరీక్ష నిర్వహణకు కావలసిన ఏర్పాట్లు, చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్ మెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్లను నియమించు కోవాలని తెలిపారు. పరీక్షలను నిర్వహించే ప్రాంతాలలో 144 సెక్షన్ విధించాలని సంబంధిత తహశీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు.

# ఒడ్డెర కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తా


**ఒడ్డెర కులస్తుల సంక్షేమానికి కృషి చేస్తా**

**సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరు చేసిన**

**రామాలయ నిర్మాణానికి రూ.5 0లక్షలు నిధులు కేటాయిస్తాం**

**కాంగ్రెస్ లో చేరిన అంతర్గాం ఒడ్డెర కాలనీ మాజీ సర్పంచ్**

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**




**జగిత్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్లో గురువారం నిర్వహించిన సమావేశంలో అంతర్గాం ఒడ్డెర కాలనీ మాజీ సర్పంచ్ గంగాధర్, ఎల్లయ్య, నర్సయ్య, స్వామి, యువకులు గురువారం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఒడ్డెర కాలనీలో మౌలిక వసతులు కల్పించి, భవన నిర్మాణ రంగంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న ఒడ్డెర కులస్తులను ప్రభుత్వ పరంగా ఆర్థిక సాయం అందించడంతోపాటు సంక్షేమ పథకాల అమలులో ప్రాధాన్యత కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. నిర్మాణ రంగంలో వసూలు చేస్తున్న సెస్ కార్మికుల సంక్షేమానికి వెచ్చించాలి. శ్రమకు నిర్వచమైన ఒడ్డెర కులస్తుల హక్కుల రక్షణకు తోడ్పాటునందిస్తామని హామీ ఇచ్చారు. ఒడ్డెర కాలనీలోని పాఠశాలకు ప్రహరి నిర్మాణంతోపాటు అదనపు గదులు నిర్మాణం చేపడుతామన్నారు. అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. చౌకధరల దుకాణం ఏర్పాటు చేస్తామన్నారు. ప్రభుత్వం నుండి రూపాయి సాయం ఆశించకుండ రామాలయ నిర్మాణానికి విరాళాలు సేకరించుకొని నిర్మాణం చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఒడ్డెర కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం కోసం సీఎం రేవంత్రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రూ.20లక్షలు కేటాయించామన్నారు. రామాలయ నిర్మాణానికి సీజీఎఫ్ నిధుల నుండి రూ.50లక్షల నిధులు మంజూరు చేస్తామని జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు. అంతర్గాం లోని ఆంజనేయస్వామి ఆలయానికి రూ.1 కోటి నిధులు కేటాయించామని గుర్తు చేశారు.రాజకీయాలకు అతీతంగా అండగా నిలిచి, ఎంపీగా గెలిపించి, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు.


# గోవిందరాజస్వామి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుపతి,ఏప్రిల్4 (ప్రజామంటలు):** తిరుపతి గోవిందరాజస్వామివారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనాన్నిఘనంగా నిర్వ హించారు. ఈనెల 9న ఉగాది పర్వదినం సంద ర్భంగా నిర్వహించే ఆస్థానానికి ముందు వచ్చే ఆరో రోజు గురువారం తిరుమంజనాన్ని నిర్వ హించడం ఆనవాయితీగా వస్తుంది. తెల్లవారు జామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాల, కొలువు, పంచాంగ శ్రవణం, అర్చన నిర్వహించారు. అనంతరం ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువు లను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూ రం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను ఉదయం 9.30 గంటల నుంచి దర్శనానికి అనుమతించారు.

# నాలుగేండ్ల పోరాటానికి న్యాయం చేయండి కలెక్టర్ సారూ...

- జగిత్యాల జిల్లా కలెక్టర్ కు చుక్క గంగారెడ్డి విజ్ఞప్తి
- కోటికి పైగా నిధులు దుర్వినియోగం...?
- నామ మాత్రంగా సస్పెండ్ లు
- అధికారుల మూకుమ్మడి కుమ్మక్కు వల్లే భారీగా ప్రజాధనం దుర్వినియోగం
- ఆధారాలతో పిర్యాదులు చేసినా, అధికారులపై చర్యలు విఫలం...?





**జగిత్యాల / బుగ్గారం ఏప్రిల్ 04 (ప్రజామంటలు):** ఇకనైనా మా నాలుగేండ్ల పోరాటానికి న్యాయం చేసి దుర్వినియోగం అయిన ప్రజా సొమ్మును రికవరీ చేసి కాపాడాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ కు ప్రముఖ ఉద్యమకారుడు, సామాజిక కార్యకర్త చుక్క గంగారెడ్డి గురువారం విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని వివిధ శాఖల అధికారులను స్వయంగా కలిసిన అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఒక విజ్ఞాపన పత్రం అందజేశారు. జగిత్యాల జిల్లా బుగ్గారం గ్రామ పంచాయతీలో సంబంధిత అధికారుల మూకుమ్మడి కుమ్మక్కుతోనే భారీగా నిధుల దుర్వినియోగం జరిగిందని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. అందుకే సంబంధిత అధికారులు నాలుగేండ్లుగా ఎన్ని పిర్యాదులు చేసినా, న్యాయస్థానాలను ఆశ్రయించినా సరైన న్యాయం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జి.పి. నిధుల నుండి కోటికి పైగా ప్రజా ధనం దుర్వినియోగం అయితే నామ మాత్రంగా గత పంచాయతీ కార్యదర్శి మహబూబ్ పాషా ను, గ్రామ సర్పంచ్ మూల సుమలత - శ్రీనివాస్ గౌడ్ ను సస్పెండ్ చేసి చేతులు దులుపు కొన్నారని ఆయన ఆరోపించారు. అనేక పిర్యాదులు చేసినా.... అనేక ఆధారాలు లభించినా బాధ్యులపై, నిధుల దుర్వినియోగంలో పాలు పంచుకొని సహకరించిన సంబంధిత అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం శోచనీయం అన్నారు. ఏకంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలోనే అనేక పిర్యాదులు, అనేక ఆర్టీఐ దరఖాస్తులు, అప్పీళ్లు కనీసం విచారణకు కూడా నోచుకోక పోవడం బాధాకరం అన్నారు. విచారణ జరిపిన కొన్నింటిపై కూడా ఎలాంటి ఆదేశాలు, ఉత్తర్వులు జారీ కాక పోవడం విడ్డూరంగా, విచారణా కారంగా ఉందన్నారు. ఏకంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలోనే ఇలా జరిగితే ఇక జిల్లా వ్యాప్తంగా పాలన ఎలా ఉందో చెప్పకనే చెబుతోందని అన్నారు. ఇకనైనా స్వయంగా జిల్లా కలెక్టర్ స్పందించి బుగ్గారం జి.పి. నిధుల దుర్వినియోగంపై పూర్తి స్థాయిలో సమగ్రంగా క్షేత్ర స్థాయి విచారణ పకడ్బందీగా, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా జరిపించి బాధ్యులైన ప్రతి ఒక్కరిపై, నిధుల దుర్వినియోగానికి సహకరించిన అధికారు లపై, నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంబంధిత అధికారులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని చుక్క గంగారెడ్డి గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పిర్యాదు చేశారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎంపీపీ మాజీ సర్పంచ్

**వేలేర్ ఏప్రిల్ 04 (ప్రజామంటలు):** వేలేరు మండల కేంద్రంలోని స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపు మేరకు వేలేరు మండల ఎంపీపీ కేసిరెడ్డి సమ్మిరెడ్డి మాజీ సర్పంచ్ మల్లికార్జున్ గ్రామ శాఖ అధ్యక్షులు బైరి శ్రీనివాస్ కడియం యువసేన అధ్యక్షులు పిండి అనుదీప్ సీనియర్ నాయకులు దేవి రెడ్డి సీఎం గారి నివాసంలో ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వారితో పాటు వేలేరు మండలం లోని వివిధ గ్రామాల మాజీ సర్పంచ్ లు సీనియర్ నాయకులు పార్టీలో చేరారు.

## బాబు జగ్జీవన్ రావు జయంతిని విజయవంతం చేయాలి




**భీమదేవరపల్లి ఏప్రిల్ 04 (ప్రజామంటలు):** భీమదేవరపల్లి క్రాస్ రోడ్ వద్ద ఏప్రిల్ 5 శుక్రవారం డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 116 వ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని బాబు జగ్జీవన్ రావు విగ్రహ కమిటీ చైర్మన్ పచ్చునూరి కరుణాకర్ పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ, గత 14 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం బాబు జగ్జీవన్ రావు జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. దేశానికి తొలి ఉప ప్రధానిగా అనేక సేవలు అందించారని కొనియాడారు. దళిత సంఘాలు బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ ప్రజా నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చాగంటి వెంకటేశ్వర్లు, ఎలకపెల్లి శ్రీనివాస్, సాతూరి చంటి, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా కేసులో ఓ మహిళకు 50 వేల జరిమానా

### గుడుంబా అమ్మకాలు స్వచ్ఛందంగా ఆపకపోతే కఠిన చర్యలు : ఎక్సైజ్ సీఐ చంద్రమోహన్



**భీమదేవరపల్లి ఏప్రిల్ 05 (ప్రజామంటలు):** మండలంలోని ముల్కనూరు వడ్డెర కాలనీకి చెందిన ఓ మహిళకు నిషేధిత గుడుంబా అమ్ముతున్న కారణంగా 50 వేల జరిమానా విధించినట్టు కాజీపేట ఎక్సైజ్ సిఐ చంద్రమోహన్ తెలిపారు. వివరాల్లోకి వెళితే ముల్కనూర్ వడ్డెర కాలనీకి చెందిన గొల్లెన రజిత అనే మహిళ గతంలో గుడుంబా కేసులో పట్టుబడగా, స్థానిక ఎమ్మార్వో ఎదుట బైండోవర్ చేశారు. ఎమ్మార్వో ముందు ఇకపై గుడుంబా అమ్మినట్లయితే 50 వేల జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష విధించవలసిందిగా స్వయంగా బైండోవర్ కావడం జరిగింది. అయితే కొంతకాలానికి సదరు మహిళ స్థానిక ఎక్సైజ్ అధికారులకు గుడుంబా అమ్ముకుంటూ దొరకగా, ఆమెను పరకాల సబ్ జైలుకు రిమాండ్ చేశారు. అనంతరం బ్రీచ్ కేస్ నమోదు చేసి స్థానిక ఎమ్మార్వో ప్రవీణ్ ఎదుట హాజరు పరిచారు. ఆమెకు 50 వేల రూపాయల జరిమానా విధించినట్లు, ఆ మొత్తాన్ని ప్రభుత్వ ఖజానాకు జమ చేయించినట్లు ఎక్సైజ్ సిఐ చంద్రమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, ముల్కనూరు వడ్డెర కాలనీలో ఇంకా కొంతమంది ఎక్సైజ్ అధికారుల కన్ను కప్పి గుడుంబా విక్రయాలు కొనసాగిస్తున్నారని, వారి పూర్తి వివరాలు సేకరిస్తున్నామని అన్నారు. వారిపై త్వరలోనే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారు స్వచ్ఛందంగా గుడుంబా అమ్మకాలు మానుకోవాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మమత, హెడ్ కానిస్టేబుల్ ఖలీల్, కోటి పాల్గొన్నారు.

## మంత్రి పొన్నంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్

### కనీస స్థాయిలేని వ్యక్తులు మంత్రిపై విమర్శలా!

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలుగూరి రాజు



**భీమదేవరపల్లి ఏప్రిల్ 04 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ, సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పైన అనుచత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని, ఖబర్దార్ అంటూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలుగూరి రాజు హెచ్చరించారు. గురువారం ముల్కనూరులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మీద బిజెపి ఎంపీ బండి సంజయ్ అనుచరులు గాని, కార్యకర్తలుగాని, బిజెపి పార్టీకి సంబంధించిన కొందరు వ్యక్తులు వారి స్థాయిని మరిచి పొన్నంపై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు తెలిపారు. ఒక కేబినెట్ మంత్రి పైన కనీసం వార్డ్ నెంబర్ స్థాయికి పనికిరాని కొందరు వ్యక్తులు మంత్రిపై అనాలోచితంగా మాట్లాడడం సరికాదని అన్నారు. ఎంపీ బండి సంజయ్ చేసేది రైతు దీక్ష కాదని, కేవలం ఓట్ల కోసం రైతులను మోసం చేసే దీక్ష అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలకమైన పాత్ర పోషించిన మంత్రి పొన్నంపై స్థాయికి మించి మాట్లాడితే ఖబడ్దార్ అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేడం లింగమూర్తి, ఆదరి రవి, దబ్బా శంకర్, డాక్టర్ తిరుపతి, జక్కుల అనిల్, గజ్జల సురేష్, గుడికందుల రాజు, చిట్కూరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువుకు పుస్తె మట్టెలు అందించిన కర్ణకంటి మంజులారెడ్డి



**భీమదేవరపల్లి ఏప్రిల్ 04 (ప్రజామంటలు):** పేద కుటుంబానికి చెందిన నూతన వధువుకు ప్రముఖ సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులారెడ్డి పుస్తేమట్టెలు అందించి తన ధాతృత్వాన్ని చాటుకున్నారు. గురువారం మండలంలోని ముల్కనుర్ గ్రామానికి చెందిన కొరెల్లి కోమల కీ.శే. సాయిలు కుమార్తె రమ్యకు పూస్తే మట్టెలు, నూతన వస్త్రములు అందించారు. కర్ణకంటి మంజులారెడ్డి ఆదేశానుసారం యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు గజ్జెల సురేష్ పెళ్లి మండపంలో వధువుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదరి రవి, కాంగ్రెస్ పార్టీ మహిళా మండల ప్రెసిడెంట్ చిదురాల స్వరూప, ఎదులాపురం తిరుపతి, ముల్కనుర్ గ్రామ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గుడికందుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల పట్ల గౌరవంగా మెదలడం

### పేదలకు సహకారం అందించడమే మానవత్వం: జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష



**జగిత్యాల ఏప్రిల్ 04 (ప్రజామంటలు):** జన్మనిచ్చిన తల్లిదండ్రుల పట్ల గౌరవంగా మెలగాలని, పేదలకు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో లో ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలు చేస్తున్నామని, రంజాన్ ప్రాముఖ్యత ను కలెక్టర్ వివరించారు. పేదల ఆకలి తీర్చేందుకు మన స్తోమత ప్రకారం సేవ చేయాలని అన్నారు. నిజాయితీగా జీవిస్తూ ఇతరులకు సహకారంతో అందించాలని అన్నారు. భగవంతుడు మనకు మంచి జీవితాన్ని ప్రసాదించారని, జన్మను సార్థకం చేసుకోవాలని, తోటివారి పట్ల మంచిగా ఉంటూ, ఒక అధికారిగా సహాయం చేయాలని సూచించారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం, సంస్కృతిని ఎప్పుడు పాటిస్తూ సోదర భావాన్ని పెంపొందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. రాంబాబు, ఆర్డీఓ లు మధుసూదన్, ఎన్.శ్రీనివాస్, ట్రేసా అధ్యక్షులు వకీల్, టిఎన్ జిఓ అధ్యక్షులు శశిధర్ తదితరులు పాల్గొన్నారు.




## ఐకేపీ సెంటర్ ను ప్రారంభించిన ఏపిఎం దేవానంద్



**భీమదేవరపల్లి ఏప్రిల్ 04 (ప్రజామంటలు):** రైతు పండించిన ప్రతి గింజను కొంటామని ఏపిఎం దేవానంద్ అన్నారు. సోమవారం మండలంలోని కొత్తకొండ గ్రామంలో ఐకెపి సెంటర్ ప్రారంభించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ%ౌా%. ఐకేపీ కేంద్రాలకు వచ్చే ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని అన్నారు. రైతులు ధాన్యం తీసుకువచ్చే సమయంలో ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్సు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం దేవానంద్, సిసి నాగమణి, ఏ.ఏ.ఓ సుమలత, కొత్తకొండ ఐకెపి వీరభద్ర స్వామి గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు స్వరూప, కే శిరీష, వై. కవిత, వివోఏ లు సోనీ, అమరావతి, కమిటీ సభ్యులు కే తిరుపతమ్మ, రాజేశ్వరి, అశ్విని, సుమలత, హామలి కార్మికులు పయ్యావుల కొమురయ్య, చిట్యాల ప్రభాకర్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ సిట్ సాధించిన విద్యార్థిని సన్మానించిన జువ్వాడి నర్సింగరావు

**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 04 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామానికీ చెందిన విద్యార్థి కుమ్మరిపెల్లి కార్తిక్ న్యూ విజన్ పాఠశాలలో 5వ తరగతి చదువుతూ అదే పాఠశాలలో నవోదయ కోచింగ్ తీసుకుని నవోదయ పరీక్ష రాసి సిటు సాదిచటం పట్ల అభినందిస్తు గురువారం కోరుట్ల నియెజికవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు వేములకుర్తిలో కార్తిక్ ను శాలువాతో సన్మానించి అభినందించారు. అనతరం న్యువిజన్ స్కూల్ యాజమాన్యం ను అభినందించారు. ఈకార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడ శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల సేవధళ్ అధ్యక్షుడు నాంపల్లి వెంకటాద్రి, నాయకులు సున్నం సత్యం, తలారి అనంద్, గడ్డం శంకర్ రెడ్డి, గుమ్మల రమేష్, తరి రామనుజం, పాఠశాల కరస్పాండెంట్ గుమ్మల తిరుపతి, బర్మ నాగేష్, గోడిసెల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# నల్లగొండలో త్రిముఖ పోరు

## గత అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చాటిన కాంగ్రెస్ - మరోమారు విజయంపై దృష్టి పెట్టిన హస్తం పార్టీ

**నల్గొండ,ఏప్రిల్4 (ప్రజా మంటలు):** నల్లగొండ పార్లమెంటుపై ప్రధాన రాజకీయ పార్టీలు ఫోకస్ పెట్టాయి. ఆయా ప్రధాన పార్టీలు ముమ్మర కసరత్తు అనంతరం అభ్యర్థులను ప్రకటించాయి. సిట్టింగ్ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు అధికార కాంగ్రెస్ గట్టి పట్టుదలతో ఉంది. గతంలో ఇక్కడి నుంచి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రాతినిధ్యం వహించారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో సూర్యాపేట మినహా ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ జెండా పాతింది. ఈ క్రమంలో ఎలాగైనా కాంగ్రెస్‌ను ఢీకొని సత్తా చాటాలని కమలం, గులాబీ పార్టీలు ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నాయి. నియోజకవర్గాల వారీగా ఆయా పార్టీల అంతర్గత సమావేశాలతో అభ్యర్థులు తమ పార్టీ శ్రేణుల్లో జోష్ నింపుతున్నారు. నల్గొండలో పాగా వేసేందుకు ప్రధాన పార్టీలు ముమ్మరంగా కసరత్తు చేస్తున్నాయి. గెలుపు కోసం అధికార, విపక్షాలు వ్యూహరచనల్లో మునిగి తేలుతున్నాయి.గతంలో మాదిరిగానే ఎంపి ఎన్నికల్లో అధికార పార్టీపై ఉన్న వ్యతిరేకత కలసి వస్తుందని గులాబీ పార్టీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే తమ సిట్టింగ్ పార్లమెంటు స్థానాన్ని నిలబెట్టుకునేందుకు హస్తం పార్టీ నేతలు వ్యూహరచన చేస్తున్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డి తనయుడు కుందూరు రఘువీర్ రెడ్డి నల్గొండ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగడంతో తండ్రి జానారెడ్డి, రఘువీర్ రెడ్డి సోదరుడైన నాగార్జునసాగర్ కాంగ్రెస్ నాయకుడు కుందూరు జయవీర్ రెడ్డి సైతం ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. పార్లమెంటు పరిధిలోని సీనియర్లయిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు మిగతా ఎంఎల్‌ఎలంతా కలసి తన కుమారుడు రఘువీర్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలని జానారెడ్డి కోరినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఆయా నియోజకవర్గాల పరిధిలో ముఖ్య కార్యకర్తలు, నాయకులతో ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నారు. పార్లమెంటు ఎన్నికల్లో 5 లక్షల మెజార్టీ లక్ష్యంగా పని చేయాలని సీనియర్ నాయకుడు జానారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. 1952లో నల్గొండ పార్లమెంటు నియోజకవర్గ ఏర్పాటు తర్వాత మొదట్లో కమ్యూనిస్టులు గెలవగా ఆ తరువాత ఓసారి టిడిపి, అనంతరం కాంగ్రెస్ అభ్యర్థుల హవా కొనసాగింది. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్ కుమార్ రెడ్డి 25 వేల 682 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో నల్గొండ పార్లమెంటు పరిధిలోని ఏడు సెగ్మెంట్‌లకు గాను బిఆర్‌ఎస్ నుండి ఆరుగురు ఎంఎల్‌ఎలు గెలవగా, కాంగ్రెస్ నుంచి ఉత్తమ్ ఒక్కరే గెలిచారు. అయినప్పటికీ ఎంఎల్‌ఎగా గెలిచిన ఉత్తమ్ నల్గొండ ఎంపిగా పోటీ చేసి విజయం సాధించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సీన్ రివర్స్ అయింది. నల్గొండ పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ సెంగ్మెంట్‌లకుగాను ఆరు సెగ్మెంట్‌లలో ఎంఎల్‌ఎ గెలవగా, ఒక్క సెంగ్మెంట్‌లో మాత్రమే బిఆర్‌ఎస్ విజయం సాధించింది. ఇదిలా వుంటే బిజెపి సైతం సంప్రదాయానికి భిన్నంగా హుజూర్‌నగర్ బిఆర్‌ఎస్ మాజీ ఎంఎల్‌ఎ శానంపూడి సైదిరెడ్డికి పార్టీ కండువా కప్పి నల్గొండ ఎంపి అభ్యర్థిగా ప్రకటించింది. ఈ అనూహ్య ప్రకటించడంతో ఆ పార్టీ శ్రేణులు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సైదిరెడ్డి 2018 అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప తేడాతో కాంగ్రెస్ సీనియర్ నేత, పిసిసి మాజీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతిలో ఓటమి పాలయ్యారు. అనంతరం లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తమ్ కుమార్ రెడ్డి నల్గొండ ఎంపిగా ఎన్నియ్యారు. దీంతో ఆయన తన హుజూర్‌నగర్ ఎంఎల్‌ఎ సీటుకు రాజీనామా చేయడంతో వచ్చిన ఉప ఎన్నికలో అదే పార్టీ నుంచి ఉత్తమ్ సతీమణి పద్మావతి రెడ్డిని బరిలో నిలిపారు. అయితే గులాబీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి దాదాపు 44 వేల మెజార్టీతో పద్మావతి రెడ్డిపై గెలుపొంది రికార్డు సృష్టించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ అభ్యర్థిగా ఓటమి చెందిన శానంపూడి సైదిరెడ్డిని బిజెపిలోకి ఆహ్వానించిన మరుచటిరోజే ఆయనకు నల్గొండ ఎంపి టికెట్ ప్రకటించారు. అయితే పార్టీ పెద్దల జోక్యంతో సైదిరెడ్డి పార్టీలోని అందరు నేతలను కలుపుకొని వెళ్ళడమే కాకుండా నల్గొండ మేనిఫెస్టోను రూపొందించే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇక అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయిన గులాబీ పార్టీకి కీలకమైన పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేయడానికి ముఖ్యమైన నాయకులందరూ ముఖం చాటేస్తున్నారు. కాగా, మాజీ ఎంఎల్‌ఎ కంచర్ల భూపాల్ రెడ్డి సోదరుడు కంచర్ల కృష్ణారెడ్డి ఎన్నికల బరిలో దిగేందుకు ముందుకు వచ్చారు. అంతకుముందు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు గుత్తా అమిత్ రెడ్డి పోటీ చేస్తారని ప్రచారం జరిగినా సొంత పార్టీ నేతలే తీవ్రంగా వ్యతిరేకించడంతో ఆయన వెనక్కి తగ్గారు. తరువాత మాజీ ఎంఎల్‌సి తేరా చిన్నపరెడ్డి పేరు వినిపించినా లిక్కర్ కేసులో బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత అరెస్టు సహా ఇతర రాజకీయ పరిణామాలతో ఆయన ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు.అయితే ప్రస్తుతం తేరా చిన్నపరెడ్డి బిజెపి వైపు చూస్తున్నారని జోరుగా ప్రచారం సాగుతోంది. ఈ క్రమంలోనే కంచర్ల కృష్ణారెడ్డిని నల్గొండ ఎంపి అభ్యర్థిగా గులాబీ అధినేత కెసిఆర్ ప్రకటించారు. 2022లో మునుగోడు ఉప ఎన్నికలో, ఆ తరువాత 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మునుగోడు టికెట్ కోసం కంచర్ల కృష్ణా రెడ్డి తీవ్రంగా ప్రయత్నించారు. అప్పటి రాజకీయ సమీకరణల నేపథ్యంలో ఆయనకు టికెట్ దక్కలేదు. మొత్తానికి నల్గొండ పార్లమెంటు అభ్యర్థిగా కంచర్ల కృష్ణారెడ్డిని ప్రకటించడంతో ఇకపై ముఖ్య కార్యకర్తల సమావేశాలు సహా నియోజకవర్గాల వారీగా సభలు, సమావేశాలతో ముందుకెళ్ళాలని గులాబీ శ్రేణులు భావిస్తున్నాయి.

## ప్రపంచ పటంలో నిలిచిన ఫణిగిరి

### పురాతన నాణెళిలను పరిశీలించిన అధికారులు

**సూర్యాపేట, ఏప్రిల్ 4 (ప్రజా మంటలు):** ప్రపంచ పటంలో నిలిచిన ఫణిగిరి బౌద్ధ క్షేత్రం తెలంగాణకే తలమానిక మని రాష్ట్ర పురావస్తు శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజారామయ్యర్ అన్నారు. సూర్యాపేట జిల్లా నాగారం మండలం ఫణిగిరి గ్రామంలో తవ్వకాల్లో ఇక్ష్వాకుల కాలంనాటి మట్టి పాత్రల్లో 3,730 సీసపు నాణెళిలు, రాతి పూసలు, సున్నపు రాతి విగ్రహాలు లభించాయి. ఈ సందర్భంగా వాటిని పురవాస్తు శాఖ డైరెక్టర్ భారతీ హోలికేరితో కలిసి గురువారం పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఫణిగిరి బౌద్ధ క్షేత్రానికి తెలంగాణలో చాలా ప్రాముఖ్యత ఉందన్నారు. భారతదేశంలో ఇంతవరకు ఎక్కడా దొరకని 3,730 నాణెళిలు లభించాయని తెలిపారు. ఈ నాణెళిలు ఒకవైపు ఏనుగు, మరోవైపు ఉజ్జయిని గుర్తులు కలిగి ఉన్నాయి. ఇక్ష్వాకుల కాలం నాటి నాణెములుగా క్రీ.శే 2-4 శతాబ్దంగా నిర్ధారించినట్లు చెప్పారు. వీటిని వెలికితీయడంలో ఆర్కియాలజీ సిబ్బంది శ్రమ వెలకట్టలేనిదని ప్రశంసించారు. మన చారిత్రక సంపదను న్యూయార్క్‌లో ప్రదర్శించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇది మన సంపద. దీనిని కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈ నేలలో ఉన్నటువంటి అమరావతి, నేలకొండపల్లి వంటి బౌద్ధ సంపద ఎక్కడ కూడా లేదన్నారు. చాడలో కూడా తవ్వకాలు ప్రారంభించామని పేర్కొన్నారు. ఫణిగిరి వైభవాన్ని చూసేందుకు విదేశీ పర్యాటకులు ఎంతో ఆసక్తి కనబరుస్తున్నారని పేర్కొన్నారు.

## 15వతేదీకి ఎస్ఏ-2 పరీక్షల వాయిదా

**హైదరాబాద్, ఏప్రిల్ 4 (ప్రజా మంటలు):** ఒకటి నుంచి తొమ్మిదో తరగతి వరకు నిర్వహించే ఎస్ఏ-2 పరీక్షలకు సంబంధించి ప్రభుత్వం కీలక అప్డేట్ ఇచ్చింది. ఈ పరీక్షలను ఏప్రిల్ 15వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు విద్యాశాఖ అధికారులు ప్రకటిం చారు. ఏప్రిల్ 15 నుంచి 22వ తేదీ వరకు ఎస్ఏ-2 పరీక్షలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 23వ తేదీన ఫలితాలు ప్రకటించి, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించ నున్నారు. అనంతరం స్కూళ్లకు వేసవి సెలవులు ప్రకటించను న్నారు. ఒకటి నుంచి ఏడో తరగతి వరకు ఉదయం 9 గంటల నుంచి 11:30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. 8వ తరగతికి ఉదయం 9 నుంచి 11:45 గంటల వరకు, 9వ తరగతికి ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఎస్ఏ-2 పరీక్షల వాయిదాను డీఈవోలు, స్కూళ్ల ప్రిన్సిపల్స్, విద్యార్థులు గమనించాలని అధికారులు సూచించారు.

## అసూయ పుట్టిస్తున్న అనసూయ ఫోటోలు



అనసూయ ఏమి చేసినా వైరల్ అవుతూ ఉంటుంది. ఏదైనా మాట్లాడినా లేక ఫోటో ఏదైనా పెట్టినా సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతూ ఉంటాయి. ఇప్పుడు ఆమె తాజాగా తన ఫోటోలు అభిమానుల కోసం తన సామాజిక మాధ్యమంలో షేర్ చేశారు, అవి వైరల్ అవుతూ వున్నాయి. అనసూయ సామాజిక మాధ్యమాల్లో ఎటువంటి ఫోటో పెట్టినా వైరల్ అవుతూనే ఉంటుంది. అందులోకి కొంచెం అందంగా, గ్లామర్ గా వుండే ఫోటోలు పెడితే ఇంకా చెప్పనక్కరలేదు, అవి ఇంకా వైరల్ అవుతాయి. కొన్ని రోజుల క్రితం అనసూయ ఒక బ్యూటీ సలోన్ ప్రారంభోత్సవానికి వెళ్లారు. అక్కడ సలోన్ ఓపెన్ చేసినప్పుడు ఫోటోలు వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఆ తరువాత అనసూయ తన ఫోటోలు కూడా కొన్ని తన సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. అవి కూడా ఇప్పుడు బాగా వైరల్ అవుతున్నాయి. అలాగే ఈమధ్య ఒక యూట్యూబ్ ఛానెల్ కి ఇంటర్వ్యూ కూడా ఇచ్చిన అనసూయ తన సామాజిక మాధ్యమాల్లో ఎందుకు ఏడుస్తున్న వీడియోస్ పెట్టవలసి వచ్చిందో కూడా వివరణ ఇచ్చారు. అలాగే ఈమధ్యనే ఆమె నటించిన 'రజాకార్' సినిమా విడుదలై పాజిటివ్ రివ్యూస్ తెచ్చుకుంది. అందులో అనసూయ ఒక పాటలో కనిపించడమే కాకుండా, ఆ తరువాత వచ్చిన ఒక గొప్ప సన్నివేశంలో నటించి మెప్పించింది. ఈ సినిమాలో ఆమె పాత్ర నిడివి చాలా చిన్నదే అయినా అనసూయకి పేరు మాత్రం బాగా వచ్చింది. ఇప్పుడు 'పుష్ప 2' సినిమాలో కూడా అనసూయ కనబడబోతోంది. ఇందులో ఒక నెగటివ్ పాత్రలో అనసూయ కనపడుతుంది. 'పుష్ప' మొదటి భాగంలో అనసూయ పాత్ర కన్నా, రెండో పార్టులో ఇంకా ఎక్కువ ఉంటుంది అని అంటున్నారు. సుకుమార్ ఈ సినిమాకి దర్శకుడు, అల్లు అర్జున్ కథానాయకుడు. రష్మిక మందన్న కథానాయిక. ఆగస్టు 15న ఈ సినిమా విడుదలవుతోంది. ఏప్రిల్ 8న కథానాయకుడు అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా నుండి ఒక టీజర్ వస్తుంది అని ఈ చిత్ర నిర్వాహకులు ప్రకటించారు, ఈ సినిమా కోసం అర్జున్ అభిమానులు ఆతృతగా ఎదురు చూస్తున్నారు. మరి ఈ టీజర్ లో ఈ సినిమాలో వున్న మిగతా పాత్రలు అంటే అనసూయ, రావు రమేష్, ఫహద్ ఫాజిల్ లను కూడా చూపెడతారా, లేక ఒక్క అల్లు అర్జున్ నే చూపిస్తారా అనేది ఏప్రిల్ 8న తెలుస్తుంది.

## శ్రీదేవి బయోపిక్‌కు అంగీకరించను

### భర్త బోనీకపూర్ విస్పష్ట ప్రకటన





అతిలోక సుందరి, దివంగత నటి శ్రీదేవి జీవిత కథ ఆధారంగా ఓ చిత్రం రానుందని కొంతకాలంగా ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే! తాజాగా దీనిపై ఆమె భర్త బోనీ కపూర్ స్పందించారు. ఆయన నిర్మించిన తాజా చిత్రం 'మైదాన్ ' ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నారు. తాజా ఇంటర్వ్యూలో శ్రీదేవి బయోపిక్ గురించి మాట్లాడారు. తాను బతికుండగా శ్రీదేవి బయోపిక్ అంగగీకరించనని అన్నారు. ఆమె వ్యక్తిగత జీవితం ప్రపంచానికి తెలియడం ఇష్టం లేదన్నారు. 'శ్రీదేవి నటించిన 'ఇంగ్లీష్ వింగ్లీష్' చిత్రాన్ని మొదట ఐశ్వర్యారాయ్‌తో తీయాలనుకున్నారు. ఐశ్వర్య ఒకప్పటి మిస్ ఇండియా.. ఆమె ఇంగ్లిష్ రాని పాత్రలో నటిస్తే ప్రేక్షకులకు నచ్చదని చెప్పాను. ఆ పాత్రకు శ్రీదేవి కచ్చితంగా సరిపోతుందని చెప్పడంతో దర్శకనిర్మాతలు అంగీకరించారు. ఆ చిత్రంలో ఇంగ్లీషు రాని గృహిణి పాత్రలో శ్రీదేవి జీవించింది. సినిమా ఎంతటి విజయం అందుకుందో తెలిసిందే! నా భార్య చాలా ప్రైవేట్ పర్సన్. ఆమె వ్యక్తిగత విషయాలను బయటకు చెప్పడానికి ఇష్టపడేది కాదు. జీవితమంతా అలానే ఉంది. ఇప్పుడు ఆ పర్సనల్ విషయాలు బయటకు చెప్పడానికి నేను అంగీకరించను. నేను బతికి ఉన్నంతవరకు బయోపిక్‌కు అనుమతివ్వను' అని బోనీ కపూర్ స్పష్టం చేశారు. చైల్డ్ ఆర్టిస్ట్‌గా కెరీర్ ప్రారంభించిన శ్రీదేవి హీరోయిన్ గా అగ్ర హీరోలు అందరితో నటించింది. తన నటనతో అన్ని భాషల్లోని సినీ ప్రియులను అలరించి ఇండస్ట్రీలో తనకంటూ కొన్ని పేజీని లిఖించుకొంది. ఈ అగ్ర కథానాయిక జీవితంలో చోటుచేసుకున్న కొన్ని ఆసక్తికర విషయాలపై ప్రముఖ పరిశోధకుడు, రచయిత ధీరజ్, శ్రీదేవి బయోగ్రఫీని రచించనున్నారు. 'ది లైఫ్ ఆఫ్ ఎ లెజెండ్' పేరుతో ఇది రానుంది. దీనికోసం శ్రీదేవి కుటుంబ సభ్యుల అనుమతి తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు.

## తాప్సీ పెళ్లి వీడియో వైరల్



సెంట్‌గా రకుల్ ప్రీత్ సింగ్ , సోనారిక, మీరా చోప్రా వంటి హీరోయిన్లు పెళ్లి చేసుకుని.. వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టారు. ఇప్పుడు వారి బాటలోనే మరో హీరోయిన్ తాప్సీ కూడా నడిచింది. తాప్సీ సీక్రెట్‌గా తన బాయ్‌ఫ్రెండ్ మథియాస్ బోని పెళ్లాడింది. తాప్సీ- మథియాస్ బోల పెళ్లి మార్చి 23న అతి కొద్ది మంది సన్నిహితుల సమక్షంలో సీక్రెట్‌గా జరిగినట్లుగా తెలుస్తోంది. ఈ పెళ్లికి సంబంధించిన వీడియో ఒకటి ఇప్పుడు లీకైంది. ఈ లీకైన వీడియో సోషల్ మాధ్యమాలలో వైరల్ అవుతోంది. ఈ వీడియో చూసిన వారంతా.. నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతూ.. 'హ్యాపీ మ్యారీడ్ లైఫ్' అంటూ కామెంట్స్ చేస్తున్నారు. వీడియోలో తాప్సీ సంప్రదాయ దుస్తుల్లో, కూలింగ్ గ్లాస్ పెట్టుకుని సరదాగా డ్యాన్స్ చేసుకుంటూ పెళ్లి వేదికపైకి చేరుకోగా.. ఆమె బాయ్ ఫ్రెండ్ మథియాస్ బో ఆమెకు హగ్‌తో స్వాగతం పలికారు. ఆ తర్వాత ఇద్దరూ దండలు మార్చుకొని ఒక్కటయ్యారు. ప్రస్తుతం ఈ వీడియో బాగా వైరల్ అవుతోంది. మథియాస్ బోతో తాప్సీకి ఎప్పటి నుండో పరిచయం ఉంది. వారి ప్రేమను కుటుంబ సభ్యులు వ్యతిరేకించినట్లుగా అప్పట్లో వార్తలు కూడా వచ్చాయి. ఇంట్లో అందరినీ ఒప్పించే.. తన ప్రియుడిని పెళ్లాడతానని తాప్సీ చెప్పినట్లే.. ఇప్పుడు అందరి సమక్షంలో తన వివాహాన్ని ముగించింది.

# మయాంక్ యాదవ్ ధర మరీ అంత తక్కువా?



ఐపీఎల్ 2024 ప్రారంభమై 10 రోజులకు పైనే గడిచింది. అయితే ఈ 10 రోజుల్లో ఒకరి పేరు ఎక్కువగా చర్చనీయాంశమైంది. అదే మయాంక్ యాదవ్. ఈ లక్నో సూపర్ జెయింట్స్ ఆటగాడు తన మెరుపు బౌలింగ్‌తో సంచలనాలు సృష్టిస్తున్నాడు. వేగంతో పాటు కచ్చితత్వంతో పాటు బంతులు విసురుతూ బ్యాటర్లను బోల్తా కొట్టిస్తున్నాడు. ఇంతలా మెరుపులు మెరిపిస్తోన్న ఈ మయాంక్ యాదవ్ ను ఐపీఎల్ లో లక్నో ఎంతకు కొనుగోలు చేసిందో తెలుసా? జస్ట్ రూ.20లక్షలు మాత్రమే. పంజాబ్ కింగ్స్‌పై అరంగేట్రం చేసిన మయాంక్ తన సూపర్ స్పెల్ తో అందరి నోళ్లను ఆపేశాడు. ముఖ్యంగా 155.8 కిలోమీటర్ల వేగంతో పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శిఖర్ ధావన్‌ను బౌల్డ్ చేసిన తీరు హైలెట్ గా నిలిచింది. ఈ మ్యాచ్‌లో 3 వికెట్లు పడగొట్టి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును గెలుచుకున్నాడు మయాంక్. ఇక రెండో మ్యాచ్ లోనూ గంటకు 156.7 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేసి కొత్త రికార్డు నెలకొల్పాడు . ఈ మ్యాచ్ లో 4 ఓవర్లలో 14 పరుగులు ఇచ్చి 3 వికెట్లు పడగొట్టాడీ స్పీడ్ గన్. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు కూడా గెలుచుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలో రెండు ఓపెనింగ్ మ్యాచ్‌ల్లోనూ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును గెలుచుకున్న తొలి ఆటగాడు మయాంక్ కావడం విశేషం. ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ఆటగాడు మిచెల్ స్టార్క్. ఐపీఎల్ 2024 వేలంలో అతడిని కోల్‌కతా నైట్ రైడర్స్ రూ. 24.70 కోట్లకు కొనుగోలు చేసింది. అతను ఐపీఎల్ 2024లో ఇప్పటివరకు 3 మ్యాచ్‌లు ఆడాడు. 2 వికెట్లు మాత్రమే తీశాడు. మొదటి రెండు మ్యాచుల్లో 47, 53 పరుగులు ఇచ్చి ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. ఐపీఎల్‌లో మయాంక్ యాదవ్ జీతం మిచెల్ స్టార్క్ కంటే 123 రెట్లు తక్కువ.

# సీఎస్కేతో కేకేఆర్ మ్యాచ్‌కు కీలక ప్లేయర్ దూరం..!



ఐపీఎల్-2024లో వరుస విజయాలతో దూసుకుపోతున్న కోల్‌కతా నైట్ రైడర్స్ కు బిగ్ షాక్ తగిలింది. బుధవారం ఢిల్లీతో జరిగిన మ్యాచ్ లో కేకేఆర్ జట్టు యువ పేసర్ హర్షిత్ రాణా గాయపడ్డాడు. బంతిని ఆపేందుకు ప్రయత్నించగా అతని కుడి భుజానికి గాయమైంది. దీంతో.. ఆ మ్యాచ్ మధ్యలోనే ఫీల్డ్ నుంచి బయటికి వెళ్లిపోయాడు. తర్వాత ఫీల్డింగ్ రాలేదు. అంతేకాకుండా.. ఆ మ్యాచ్ లో ఒక్క ఓవర్ కూడా బౌలింగ్ చేయలేదు. కాగా.. అతని గాయంపై కేకేఆర్ ఫ్రాంఛైజీ ఎటువంటి అప్ డేట్ ఇవ్వలేదు. అయితే.. రాణాకు గాయం ఎక్కువైతే ఏప్రిల్ 8న చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగే మ్యాచ్ కు అతను దూరం కానున్నాడు. హర్షిత్ రాణా.. ఇప్పటివరకు 3 మ్యాచ్ లు ఆడి ఐదు వికెట్లు తీశాడు. ఇక.. కేకేఆర్ జట్టు బుధవారం ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన మ్యాచ్ లో 106 పరుగుల తేడాతో ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే.. ఈ సీజన్ లో కోల్ కతా నైట్ రైడర్స్ ఆడిన మూడు మ్యాచ్ ల్లోనూ విజయం సాధించింది. దీంతో.. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది. కోల్ కతా నైట్ రైడర్స్ తర్వాతి మ్యాచ్ సీఎస్కేతో ఆడనుంది.

## టీ20 ప్రపంచకప్‌కు ముందు

# భారత్, బంగ్లాదేశ్ టీ 20 సిరీస్

ప్రస్తుతం భారత్‌లో ఐపీఎల్ 17వ సీజన్ జరుగుతోంది. మార్చి 22 నుంచి పోటీలు ప్రారంభమయ్యాయి. మే 26న ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఆ తర్వాత వెస్టిండీస్, యూఎస్ఏల్లో టీ20 ప్రపంచకప్ టోర్నీని నిర్వహించనున్నారు. జూన్ 1 నుంచి టీ20 ప్రపంచకప్ ప్రారంభం కానుంది. ఇంతలో, ఒక ప్రధాన అప్డేట్ బయటకు వచ్చింది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రపంచకప్ కు ముందు టీ20 సిరీస్‌ని టీమిండియా ఆడనుంది. టీమ్ ఇండియా వర్సెస్ బంగ్లాదేశ్ మధ్య టీ20 సిరీస్ జరగనుంది. అయితే అది పురుషుల జట్టు కాదు భారత మహిళల జట్టు. క్రికెట్ ప్రపంచంలో పురుషులతో పాటు మహిళల టీ20 ప్రపంచకప్ ఈ ఏడాది జరగనుంది. టీ20 మహిళల ప్రపంచకప్ బంగ్లాదేశ్‌లో జరగనుంది. ప్రపంచకప్‌కు సన్నద్ధమయ్యేందుకు టీమిండియా బంగ్లాదేశ్ పర్యటనకు వెళ్లనుంది. తాజాగా ఈ టీ20 సిరీస్ షెడ్యూల్‌ను ప్రకటించారు. ఈ మేరకు ఐసీసీ ట్వీట్ ద్వారా సమాచారం ఇచ్చింది. టీ20 ప్రపంచకప్ కు టీమిండియాకు ఈ సిరీస్ ప్రయోజనకరంగానూ ఉంటుంది. బంగ్లాదేశ్‌తో టీమ్ ఇండియా మహిళల టీ20 సిరీస్ ఏప్రిల్ 28 నుంచి మే 9 వరకు నిర్వహించనున్నరాఉ. టూర్‌కు 5 రోజుల ముందు అంటే ఏప్రిల్ 23న టీమ్ ఇండియా బంగ్లాదేశ్ చేరుకుంటుంది. మే 10న పర్యటన ముగించుకుని మహిళల జట్టు భారత్‌కు తిరిగి రానుంది.

బంగ్లాదేశ్ VS భారత్ టీ20 సిరీస్ షెడ్యూల్



మొదటి మ్యాచ్, 28 ఏప్రిల్,
రెండవ మ్యాచ్, 30 ఏప్రిల్,
మూడవ మ్యాచ్, మే2వ తేదీ,
నాలుగో మ్యాచ్, మే6వ తేదీ
ఐదవ మ్యాచ్, మే9వ తేదీల్లో జరుగుతాయి.

కాగా, గత బంగ్లాదేశ్ టూర్‌లో మహిళల జట్టు భారత్ సిరీస్ గెలవలేకపోయింది. ఆ తర్వాత టీమ్ ఇండియా సిరీస్‌ను సమం చేసింది. ఉమెన్స్ టీమ్ ఇండియా వర్సెస్ ఉమెన్స్ బంగ్లాదేశ్ మధ్య ఇప్పటి వరకు మొత్తం 13 టీ20 మ్యాచ్‌లు జరిగాయి. 13 మ్యాచుల్లో 11 మ్యాచ్‌ల్లో టీమ్ ఇండియా విజయం సాధించింది. బంగ్లాదేశ్ కేవలం 2 మ్యాచ్‌ల్లో మాత్రమే విజయం సాధించింది.

## ముంబై ఇండియన్స్ జట్టులో చేరనున్న

# సూర్యకుమార్



హార్దిక్ పాండ్యా నాయకత్వంలోని ముంబై ఇండియన్స్ ఐపీఎల్ 17వ సీజన్‌ను నిరాశాజనకం గా ప్రారంభించింది. ఆ జట్టు వరుసగా 3 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఐపీఎల్ 17 సీజన్ ప్రారంభానికి ముందు రోహిత్ స్థానంలో హార్దిక్‌ను కెప్టెన్‌గా నియమించారు. పాండ్యా నాయకత్వంలోనే ముంబై వరుసగా 3 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. దీంతో అభిమానులు హార్దిక్‌ను ట్రోల్ చేస్తున్నారు. ముంబైలో 2 గ్రూపులు ఏర్పడ్డాయంటూ ప్రచారం సాగుతోంది. కెప్టెన్‌ని మార్చాలన్న డిమాండ్ ఊపందుకుంది. ఇలా క్లిష్ట పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతోన్న ముంబై ఇండియన్స్ కు, కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యాకు ఓ సంతోషకరమైన వార్త అందింది. అదేంటంటే వరల్డ్ టీ20 నంబర్ వన్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ ఐపీఎల్ లో ఆడేందుకు ఏప్రిల్ 3 (బుధవారం) %చీజూా% నుండి గ్రీన్ సిగ్నల్ అందుకున్నాడు. సూర్యకుమార్ ఫిట్ గా ఉన్నారని ఎన్ సీఏ ప్రకటించింది. దీంతో ముంబై అభిమానులకు పెద్ద ఊరట లభించింది. ఇది మాత్రమే కాదు, సూర్యకుమార్ ఇప్పుడు ముంబై ఇండియన్స్‌లో ఎప్పుడు చేరతాడు? దీనికి సంబంధించిన సమాచారం కూడా వెలుగులోకి వచ్చింది. క్రిక్‌బజ్ ప్రకారం, ఏప్రిల్ 5న అంటే శుక్రవారమే సూర్య ముంబై జట్టులో జాయిన్ అవుతాడు. ముంబై తన నాలుగో మ్యాచ్‌ని ఏప్రిల్ 7న ఢిల్లీ క్యాపిటల్స్‌తో ఆడనుంది. ఈ మ్యాచ్‌ను ముంబై తన సొంత మైదానంలో అంటే వాంఖడే స్టేడియంలో ఆడనుంది. సూర్యకుమార్‌కు వాంఖడే స్టేడియం కూడా సొంత మైదానం. కాబట్టి సూర్య తన సొంత గ్రౌండ్ లోనే రీ ఎంట్రీ ఇవ్వనున్నాడు. అలాగే, ఏప్రిల్ 7 (ఆదివారం) ఢిల్లీతో జరిగే మ్యాచ్ లో సూర్య బరిలోకి దిగనున్నాడు. హార్దిక్ పాండ్యా (కెప్టెన్), రోహిత్ శర్మ, టిమ్ డేవిడ్, ఇషాన్ కిషన్, విష్ణు వినోద్, నెహాల్ వధేరా, సూర్యకుమార్ యాదవ్, డెవాల్డ్ బ్రెవిస్, పీయూష్ చావ్లా, శ్రేయాస్ గోపాల్, అన్షుల్ కాంబోజ్, మహ్మద్ నబీ, షామ్స్ ములానీ, తిలాకియో షెపర్డ్, వర్మ, జస్ప్రీత్ బుమ్రా, గెరాల్డ్ కోయెట్జీ, కుమార్ కార్తికేయ, ఆకాష్ మధ్వల్, అర్జున్ టెండూ ల్కర్, నువాన్ తుషార, నమన్ ధీర్, శివాలిక్ శర్మ, ల్యూక్ వుడ్, క్వేనా మఫాకా.

## పంత్ ఇన్నింగ్స్‌కు షారుఖ్ ఫిదా

ఐపీఎల్ 2024లో కోల్‌కతా నైట్ రైడర్స్ జోరు కొనసాగుతోంది. శ్రేయస్ అయ్యర్ నేతృత్వంలోని ఆ జట్టు వరుసగా మూడు మ్యాచ్‌లు గెలిచింది. తద్వారా పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలోకి వెళ్లిపోయింది. కేకేఆర్ వరుస విజయాలతో ఆ జట్టు యజమాని, బాలీవుడ్ సూపర్ స్టార్ షారుఖ్ ఖాన్ కూడా హర్షం వ్యక్తం చేశారు. బుధవారం (ఏప్రిల్ 03) రాత్రి విశాఖపట్నం వేదికగా జరిగిన ఢిల్లీ వర్సెస్ కేకేఆర్ మ్యాచ్ కు షారుక్ ఖాన్ స్వయంగా హాజరయ్యారు. గ్యాలరీలో ఉండి చప్పట్లు కొడుతూ తన టీమ్ ను ఎంకరేజ్ చేస్తూ కనిపించాడు. అయితే కేకేఆర్ విజయం తర్వాత షారుఖ్ ఖాన్ చేసిన ఒక పని అందరి హృదయాలను గెల్చుకుంది. మ్యాచ్ ముగిసిన తర్వాత షారుక్ ఖాన్ గ్రౌండ్‌లోకి వచ్చాడు. తన, మన అనే తారతమ్యం లేకుండా కేకేఆర్ ఆటగాళ్లతో పాటు ఢిల్లీ ప్లేయర్లను ఆప్యాయంగా హత్తుకున్నాడు. కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్, మెంటర్ గౌతమ్ గంభీర్, రింకూ సింగ్, యువ బ్యాటర్ అంగ్క్రిష్ రఘువంశీలను మనసారా అభినందించాడు. ఆ తర్వాత ఢిల్లీ క్యాపిటల్స్ ఆటగాళ్లను కూడా కలిశాడు షారుఖ్. ముఖ్యంగా మెరుపు ఇన్నింగ్స్ ఆడిన రిషబ్ పంత్ ను మనసారా మెచ్చుకున్నాడు. ఆప్యాయంగా హత్తుకుని చాలా సేపు మాట్లాడాడు. దీనికి సంబంధించిన వీడియోలు ఇప్పుడు నెట్టింట తెగ వైరలువుతన్నాయి. తన, మన అనే తారతమ్యం లేకుండా ప్రత్యర్థి జట్టు ఆటగాళ్లను సైతం మనసారా అభినందించిన షారుక్ పై ప్రశంసల జల్లు కురుస్తోంది. కాగా ఈ మ్యాచ్ లో ఢిల్లీ జట్టు ఓడిపోయినా పంత్ ఇన్నింగ్స్ హైలెట్ గా నిలిచింది. పంత్ ఆడిన కొన్ని షాట్లకు చప్పట్లు కొట్టి అభినందించాడు షారుఖ్. దీనికి సంబంధించిన వీడియోలు కూడా సామాజిక మాధ్యమాల్లో తెగ వైరలవుతున్నాయి.

# తప్పు మీద తప్పు చేస్తోన్న పంత్..



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 16వ మ్యాచ్‌లో కేకేఆర్ జట్టు అద్భుత విజయం సాధించింది. ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన కేకేఆర్ 272 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు 166 పరుగులకు ఆలౌటైంది. దీంతో కేకేఆర్ 106 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.ఇదిలా ఉంటే ఓటమి బాధలో ఉన్న ఢిల్లీ కెప్టెన్ కు భారీ షాక్ తగిలింది. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు పంత్‌కు రూ.24 లక్షల జరిమానా విధించారు. విశాఖపట్నంలోని వైఎస్ రాజశేఖర రెడ్డి స్టేడియంలో కేకేఆర్‌తో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తొలుత బౌలింగ్ చేసింది. కానీ ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు బౌలింగ్ చేస్తున్నప్పుడు స్లో ఓవర్ రేట్ పొరపాటు కారణంగా నిర్ణీత సమయంలోగా మ్యాచ్‌ను ముగించలేదు. ఈ కారణంగా రిషబ్ పంత్ కు రూ.24 లక్షలు చెల్లించారు. జరిమానా విధించారు. అలాగే ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కించుకున్న ఆటగాళ్లకు రూ.6 లక్షలు. లేదా మ్యాచ్ ఫీజులో 25% కోత పడనుంది. ఐపీఎల్ నిబంధనల ప్రకారం ప్రతి జట్టు 20 ఓవర్లను 1 గంట 30 నిమిషాల్లో పూర్తి చేయాలి. ఎక్కువ సమయం తీసుకుంటే, ఒక ఫీల్డర్ ను బౌండరీ లైన్ నుండి తొలగిస్తారు. అలాగే ఈ తప్పు చేసిన జట్టు కెప్టెన్ కు 12 లక్షల రూపాయల జరిమానా విధిస్తారు. అదే తప్పును 2వ సారి పునరావృతం చేస్తే జట్టు సారథికి రూ.24 లక్షలు జరిమానా విధిస్తారు. ప్లేయింగ్ %శ×%లోని 10 మంది ఆటగాళ్లపై 6 లక్షలు లేదా మ్యాచ్ ఫీజులో 25 శాతం విధిస్తారు. మూడోసారి ఇదే తప్పు పునరావృతమైతే జట్టు కెప్టెన్‌కు 30 లక్షల జరిమానాతో పాటు ఒక మ్యాచ్ నిషేధం ముప్పు పడుతుంది. అదే విధంగా ప్లేయింగ్ ఎలెవన్‌లో 10 మంది ఆటగాళ్లకు ఒక్కొక్కరికి రూ.12 లక్షలు లేదా మ్యాచ్ ఫీజులో 50% జరిమానా విధిస్తారు. రిషబ్ పంత్ ఇప్పటికి రెండు సార్లు ఈ తప్పు చేసాడు. %జూఖ%తో జరిగిన మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా శిక్షకు గురైన ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ ఇప్పుడు %ఖఖ=%పై అదే తప్పును పునరావృతం చేశాడు. రాబోయే మ్యాచ్‌ల్లో ఈ తప్పిదానికి పాల్పడితే ఒక్క మ్యాచ్ నిషేధం తప్పదు. అందువల్ల ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు తదుపరి మ్యాచ్‌లలో స్లో ఓవర్ రేట్ విషయంలో జాగ్రత్తగా ఉండాల్సిందే.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com